ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు	న.పై
సంవత్సరం చందా	13	00
అర్ధ సంవత్సరం చందా	6	50
విడి ప్రతి		25
భారతి (సాహిత్య మాసపత్రిక)		
సంవత్సరం చందా	12	00
అర్ధ సంవత్సరం చందా	6	00
విడి ప్రతి	1	00

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 50 • సంచిక 87

గురువారం 27-6-1963 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రోజ్ దర్బార్ బత్తీలు
మనవారు ప్రసిద్ధిగాంచినవి
N.K.SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING BANGALORE-2

సరిహద్దువివాదం పైఆలీసబ్రీకిచౌఎన్ లైకొత్తలేఖ

ఈజిప్టుప్రధాని ఉత్తరానికి జవాబు: కైరోలోని రాయబారి సమర్పణ

చైనా-భారత్ సమస్యపై కరాచీలో భుట్టో సబాంద్రియో చర్చ

కైరో, జూన్ 26:

అరబ్ రిపబ్లిక్‌లోని చైనారాయబారి నిన్న ప్రధాని ఆలీసబ్రీకి, చైనా ప్రధానమంత్రి దగ్గరనుండి వచ్చిన ఒక ఉత్తరాన్ని అందజేశారు ఈ ఉత్తరంలో వున్న ముఖ్యాంశాలేమిటో తెలియక పోయినా ఇది చైనా-భారత్ సరిహద్దు వివాదాన్నిగూర్చిందే అయివుంటుందని పరిశీలకులు పేర్కొన్నారు.

శ్రీ ఆలీసబ్రీ చైనా ప్రధానికి ఒక ఉత్తరం వ్రాశారని, దానికి శ్రీ చౌ ఎన్ లై త్వరలో ఈ ప్రత్యుత్తరాన్ని పంపారని కైరోలో రేడియో ప్రకటించింది

ఈ ఉత్తరాన్ని అందజేయడానికి వచ్చిన సందర్భంలో చైనా రాయబారి, ఈజిప్టు ప్రధాని శ్రీ ఆలీ సబ్రీతో చైనా—భారత్ వివాదాన్ని గురించే కాక, ఈ విషయంపై శ్రీ సబ్రీ అటు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ శ్రీ నెహ్రూతో అరిపివున్న మంతనాలను గూర్చి గూడా చర్చించినట్లు ఈ రేడియో తెలియజేస్తున్నది

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ భారతి శ్రీమతి డొరతీ ఇటీవల పంపిన పుష్పగుచ్ఛం చిత్రం —యు పి ఐ]

కరాచీలో భుట్టో సుబాంద్రియో చర్చలు

ఇది ఇట్లా ఉండగా కరాచీలో గూడా ఈ వివాదంపై కొంత చర్చ జరిగినట్లు తెలియవస్తున్నది పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో, ఇండోనేషియా విదేశాంగమంత్రి శ్రీ సుబాంద్రియో నిన్న 75 నిమిషాలపేపు ఆగ్నేయ ఆసియా సమస్యలను గూర్చి చర్చించారు. ఆ సందర్భంలో భారత్—చైనా వివాదము గూడా ప్రసక్తమైనట్లు అభిజ్ఞులు పేర్కొంటున్నారు

ఈ మంతనాలలో ఈ ఇద్దరు విదేశాంగ మంత్రుల మధ్య ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమస్యలకు సంబంధించిన కారణాలు, వలితాలపై ఏకాభిప్రాయం ఏర్పడినట్లు పాకిస్తాన్ వర్గాలవారు పేర్కొంటున్నారు గాని, ఇండోనేషియా వర్గాలవారు మాత్రం ఇట్టి మిత్రమని తేల్చి చెప్పడంలేదు ఈ విషయమై ప్రశ్నించగా వారు ముభావం వహించి వూరుకుంటున్నారు

ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

ఢిల్లీకి పిడతలరంగారెడ్డి ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26 ఇప్పటి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గమును అధికారములు వుండుంటే వ్యాయమైన, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరుగనివ్వరని, ఆడుపరాదని రద్దుచేయాలని కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి వచ్చే నెల్లవరకు శ్రీ పిడతల రంగారెడ్డి విన్నవించడానికి శ్రీ పిడతల రంగారెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు

కాగా అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఇతరవాయకులను కలుసుకుంటున్నారు. ఇంతవరకు ప్రదేశ్ కాంగ్రెసు కీలుర్లు జరిపినవే ప్రకటించలేదని, అఖిలభారత కాంగ్రెసు విధుమించిన విస్పష్టికమైన ఉద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్‌ను తిక్కరించడానికి యత్నిస్తోందని అధిష్ఠాన వర్గానికి వారు విన్నవించారట.

'డి' ఫారాలు ఇవ్వడంలో ప్రభుత్వం ప్రాలుమాలిక

బియ్యం సరఫరాపై కొత్త ఒప్పందాలకు రాష్ట్ర రైస్ మిల్లర్ల వైముఖ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ జూన్ 26

ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్లు గత డిశంబరులో ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇస్తామన్న రెండున్నర లక్షలటన్నుల బియ్యంలోను ఇంతవరకు రెండులక్షల టన్నులబియ్యం ఇచ్చారనీ, మిగిలిన 50 వేల టన్నులను వచ్చే డిశంబరువాటికి సరఫరా చేయవలసి ఉన్నదనీ తెలుస్తోంది అయితే మిల్లర్లకు నిలకెట్టుకోలేనందున మిగిలిన 50 వేల టన్నుల బియ్యం సరఫరాకు ప్రభుత్వంతో కొత్త ఒప్పందాలు కుదుర్చుకొనడానికి మిల్లర్లు అంగీకరించడం లేదని తెలుస్తోంది

ఈ 'డి' ఫారములను వరుకుమ ప్రభుత్వానికి అమ్మినప్పుడే తిరికొనవలసి ఉన్నదట ఈ ఫారములు లేకుండా దక్షిణ మండలం నుండి బయటికి బియ్యాన్ని రవాణాచేసే వీలు లేదు ఈ బయటికి పంపడం అన్నది ప్రభుత్వానికి కేటాయించిన బియ్యం మంచే జరుగుతుంది. ఈ 'డి' ఫారములను మిల్లర్లు మామూలు ధరతో పరుకు విలువలో 10% కేంద్ర అమ్మకం పన్ను, దానిపాటు సెల్స్ టాక్స్ అదనపు బడుతుంది ఈ ఫారం ఉంటే అమ్మకంపన్ను 2% మాత్రం చెల్లించాలి. ఈవిధంగా ఇంతవరకు మిల్లర్లు ఇచ్చిన బియ్యంలో మరం అయినవా దక్షిణ మండలం బయటకు పంపారనీ యీ పరుకు అంతటిపైనా మిల్లర్లు ఎంతో డబ్బు చెల్లించవలసి వస్తుందనీ తెలుస్తోంది ఈ 'డి' ఫారములను మిల్లర్లకు యివ్వవలసిందిగా కేంద్ర ఆహారశాఖ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలియజేసిందట కాని వారు మాత్రం ఈ ఫారములను ఇవ్వడంలేదట ఇస్తామని కాలక్షేపం చేస్తున్నారట ఈ ఫారములు ఇస్తే మిగిలిన 50 వేల టన్నుల మిల్లర్లు ఇవ్వరేమోనన్న భయం కారణంగా ఉద్యోగులు తటస్థంగా వ్యవహరిస్తున్నారేమో అని భావించబడుతోంది. ఈ ఫారములను గురించి ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కె లోకయ్యను అడుగగా రాష్ట్రంలో ఇంతవరకూ ఒక్క ఫారమైనా మిల్లర్లకు అధ్యంకాలేదన్నారు

మద్రాసులో బియ్యం సేకరణ ధర వాణ్యతనుబట్టి 10 నుంచి 25 నయాపైసలకు పెంచారనీ, మన రాష్ట్రంలో కూడా అదే సేకరణ ధరను పెంచవలసి ఉన్నదనీ శ్రీ లోకయ్య తెలిపారు తమకు 'డి' ఫారములు ఇస్తామని ప్రభుత్వం గత డిశంబరులోనే వాగ్దానం చేసిందనీ కాని నేటి వరకు ఎన్ని సార్లు అడిగినా ఇవి మిల్లర్లకు అందలేదనీ అయన అన్నారు దక్షిణ మండలం బయటకు 15 వేల టన్నుల బంగారు తీగలు పోగు మతికి అంగీకరిస్తామని కూడ ప్రభుత్వం గతంలో మాట ఇచ్చింది కాని అది యిప్పటి వరకూ నెరవేర్చలేదని కూడా అన్నారు.

విద్యుచ్ఛక్తి

అమెరికన్ టర్బయిన్సుతో నిపుణుల శాఖ

హైదరాబాద్, జూన్ 26: విద్యుచ్ఛక్తి పథకాల అభివృద్ధి కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్‌కు ఒకటి మూడు గాస్‌టర్బయినులకు బదులు ఒకటి రెండు టర్బయినులు వస్తున్నాయి మొదటి గాస్ టర్బయిన్ యూనిట్ జూన్ 5 న అమెరికా నుండి బయలుదేరింది రెండవ యూనిట్ 15 రోజుల అనంతరం రవాణా అవుతుంది ఇవి చేరగానే అమర్చేందుకు కావలసిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి మొదటి పెట్టుతో కూడా అమెరికన్ ప్రతినిధులు కూడా ఒకరు వస్తారు

తుంగభద్ర డాము వద్ద హంపీ జల విద్యుత్ కేంద్రమువద్ద పని చురుకుగా సాగుతోంది అయిదుగురు జపాన్ నిర్మాతలు వచ్చివున్నారు ఈ సంవత్సరాంతములోగా మొదటి కేంద్రమునుండి పరఫరా ప్రారంభమవుతుంది మిగిలిన 3 యూనిట్లు రెండేసి నెలల వ్యవధిలో అమర్చుకి వస్తాయి

వెల్లూరులో 2.5 మెగావాట్ల కేంద్రములో పని ప్రారంభమైంది పీలేరులో నవ్వందము ప్రకారము గంటువాడ అవకట్టును ఎత్తుచేసే పని జరుగుతోంది

వాతావరణం

మద్రాస్, జూన్ 26 రామన్న 48 గంటలలో ఉత్తర కోస్తా జిల్లాలలో స్థానికంగా భారీవర్షం పడేయూహలు వున్నాయి రేపు ఉత్తరాంధ్రలోగా కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో వర్షము నిలకడగా మద్రాస్ రాష్ట్రంలో చెదురుగాను వుంటుంది

శాంతికోసం వ్యోమయాత్రలు

ప్రపంచమహిళా సభలో తెరెస్కోనా ప్రసంగం

మాస్కో జూన్ 26 ప్రపంచయొక్క శాంతిని ఆకాంక్షించే రష్యా వ్యోమయాత్రలు సాగిస్తున్నదని ఈ ప్రతు వ్యోమయాత్రకురాలు కుమారి వాలంటినా తెరెస్కోవా నేడు ఇక్కడ ప్రపంచమహిళాసభలో మాట్లాడుతూ అన్నారు

తాను వ్యోమయాత్ర చేస్తూవుండగా మన భూమి నిలకడగా అందంగా కన్పించింది అది బూడిదకవడం శక్యంకాని విషయం అని గూడా తనకు అనిపించింది అని గూడా అన్నారు

కొత్తగా ఎన్నిక అయిన పోప్‌పాల్‌తో బొంబాయి ఆర్చిబిషప్ గ్రేషియస్

భారత్ సేవక్ సమాజంపట్ల కేంద్ర రాష్ట్రప్రభుత్వాల అశ్రద్ధ

డా॥ బూర్గుల విమర్శ: రాష్ట్రశాఖ అధ్యక్ష పదవికి తిరిగి మందుముల నియామకం

హైదరాబాద్ జూన్ 26 "ప్రజాసేవకే జీవితాన్ని అంకితముచేసే విప్లవాత్మకమైన కులవ్యవస్థకు అవసరము కులతత్వము మతిమీరి పోవునందున ఈ రోజులో ప్రజాసేవలోనే జీవితాన్ని కృతార్థత చేసుకోవాలనే ప్రజాసేవ కులకు ఎంతైనా ప్రోత్సాహము ఇవ్వవలసి వున్నది' అని శ్రీ కల్యాణి మల్లారావు సుధాస్థానం గగ మహల్ రోడ్డులో వున్న భారత్ సేవక్ సమాజ్ కార్యాలయంలో మరొక సంవత్సరము ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక్ సమాజము అధ్యక్షులుగా శ్రీ మందుముల నరసింగరావును రెండవ మారు ఎన్నుకున్నందుకు వారిని అభినందించడానికి ఏర్పాటు అయిన సభలో చెప్పారు డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహించారు వారు భారత సేవక్ సమాజము కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు

శ్రీ బూరుగు మల్లారావు అతిథులకు స్వాగతము ఇస్తూ ప్రజాసేవయే పరమార్థముగా ఎంచుకున్న శ్రీ నరసింగరావుగారికి మరల మరొక పదవి ఇచ్చి భారత్ సేవక్ సమాజము అధ్యక్షులుగా నియమించడము సమాజ మువారి భాగ్యమన్నారు 'దేశమును జీవనరాశి వన్నము ఎడి, పక్కవి వంటలు పండించి ప్రజలను పోషించవలసిన రైతులు అన్నారు అందువల్ల శ్రీ జటప్రోలు రాజాగారి సహాయంతో ఇక్కడ ఒక కారాలయం నిర్మించుకోగలిగాం రాష్ట్రప్రభుత్వము వీటా ఇచ్చే నిధులమునకు ప్రభుత్వ పెట్టబడింది ఎల్లాగో ప్రజాసహాయంవల్ల పదువు కొని మన్నున్నాము నాగార్జునసాగర్ కాలువ ఇరవై నిమిషాల్లో మన కళ్ళచే మిగులు నూటి 4 వంతులు సమాజాభివృద్ధికి రెండు వంతులు నిల్చింది జీతాలకు ఇస్తున్నాము వందకు 2½ రూపాయలు కేంద్రసంఘము, 1½ రూపాయలు రాష్ట్రసంఘము మనము నిమిత్తము తీసుకుంటున్నాయి మన కార్యకర్తలు కొన్ని జిల్లాల్లో నామమాత్రమైనా వున్నారు మరికొన్ని జిల్లాల్లో మంచి పుత్రాహంతో పని చేస్తున్నారు. విద్యార్థుల శిబిరాలు నడపడములో కొన్ని స్థలాలు వున్నవి పి వి నరసింగరావుగారు గర్వించదగినవారనే వున్నవి అధికారులు ప్రభుత్వము, జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులు, ప్రజలనుంచి మనము తగినంత సహకారము తీసుకోవాలి. ఈ సంస్థ మిధ్య అని కొందరు, భగవద్దత్త రాజకీయ వాదులకు ఆశ్రమమని కొందరు పేళ్లు చెప్తున్నారు అధికారులకు పోటీ దేవారు ఇదులో? రావడములేదు పదునుమావికి అగవాలు, అడ్డంకులు చాలా వస్తాయి మన సిద్ధాంతము ఒక్కటే, 'వీరు పల మెరుగు నిజము నేవుడెరుగు' అని వీరు ఎటు ప్రవహిస్తూ వుంటే అటు వెడుతూ తనవరమైన చోట అడ్డకట్టవేసి ప్రజల కందించి సహాయపడడము ఇది ఒక్కటనిపి అటగారాలు యువకులు విద్యార్థులు, దేశసేవలో పాలుపంచుకుని అనుభవ ముగలవారు సాంకేతిక నిపుణులు అందరి సహాయం తీసుకొని ఈ పదవ్యవస్థయ పడముగా నిర్వహించ శాయత్నాలు కృషి చేద ము.

శ్రీ కృష్ణమాచారి నాయకులకు పుష్పమాలలు సమర్పించారు శ్రీ ఆర్ సుల్తాన్ అభినందనలు తెలిపారు

ఇట్టి అన్నారు అందువల్ల శ్రీ జటప్రోలు రాజాగారి సహాయంతో ఇక్కడ ఒక కారాలయం నిర్మించుకోగలిగాం రాష్ట్రప్రభుత్వము వీటా ఇచ్చే నిధులమునకు ప్రభుత్వ పెట్టబడింది ఎల్లాగో ప్రజాసహాయంవల్ల పదువు కొని మన్నున్నాము నాగార్జునసాగర్ కాలువ ఇరవై నిమిషాల్లో మన కళ్ళచే మిగులు నూటి 4 వంతులు సమాజాభివృద్ధికి రెండు వంతులు నిల్చింది జీతాలకు ఇస్తున్నాము వందకు 2½ రూపాయలు కేంద్రసంఘము, 1½ రూపాయలు రాష్ట్రసంఘము మనము నిమిత్తము తీసుకుంటున్నాయి మన కార్యకర్తలు కొన్ని జిల్లాల్లో నామమాత్రమైనా వున్నారు మరికొన్ని జిల్లాల్లో మంచి పుత్రాహంతో పని చేస్తున్నారు. విద్యార్థుల శిబిరాలు నడపడములో కొన్ని స్థలాలు వున్నవి పి వి నరసింగరావుగారు గర్వించదగినవారనే వున్నవి అధికారులు ప్రభుత్వము, జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులు, ప్రజలనుంచి మనము తగినంత సహకారము తీసుకోవాలి. ఈ సంస్థ మిధ్య అని కొందరు, భగవద్దత్త రాజకీయ వాదులకు ఆశ్రమమని కొందరు పేళ్లు చెప్తున్నారు అధికారులకు పోటీ దేవారు ఇదులో? రావడములేదు పదునుమావికి అగవాలు, అడ్డంకులు చాలా వస్తాయి మన సిద్ధాంతము ఒక్కటే, 'వీరు పల మెరుగు నిజము నేవుడెరుగు' అని వీరు ఎటు ప్రవహిస్తూ వుంటే అటు వెడుతూ తనవరమైన చోట అడ్డకట్టవేసి ప్రజల కందించి సహాయపడడము ఇది ఒక్కటనిపి అటగారాలు యువకులు విద్యార్థులు, దేశసేవలో పాలుపంచుకుని అనుభవ ముగలవారు సాంకేతిక నిపుణులు అందరి సహాయం తీసుకొని ఈ పదవ్యవస్థయ పడముగా నిర్వహించ శాయత్నాలు కృషి చేద ము.

శ్రీ కృష్ణమాచారి నాయకులకు పుష్పమాలలు సమర్పించారు శ్రీ ఆర్ సుల్తాన్ అభినందనలు తెలిపారు

జపాన్ సహాయంతో రాడార్ కర్మాగారం

కోటిరూపాయల పెట్టుబడితో స్థాపనకు ఆలోచన: వచ్చేనెలలో టోక్యోలో మంతనాలు

న్యూఢిల్లీ, జూన్ 26:

ప్రభుత్వ రంగంలోని ఒక కర్మాగారంలో రాడార్ పరికరాల ఉత్పత్తికోసం జపాను కంపెనీలతో భారతప్రభుత్వం మంతనాలు సాగిస్తున్నది ఈ కార్యక్రమం నిర్వహణకు కావలసిన యంత్రాలను, సాంకేతికులను సరఫరా చేయడానికి ఆ జపాను కంపెనీ సిద్ధంగా వున్నదని తెలియవస్తున్నది

ముందు రాడార్ యంత్రాల నిర్మితికి అవసరమైన పరికరాలను ఈ కంపెనీ సమకూర్చుతుంది వాటితో రాడార్ యంత్రాలను ముందు సిద్ధం చేసుకోవచ్చు ఆ తర్వాత అంచెలవారీగా ఈ యంత్రాలను ఇక్కడే నిర్మించుకొనే ఏర్పాట్లు జరుగుతాయి

ఇట్టి ఈ కర్మాగారాన్ని కట్టడానికి రు 1 కోటి రూపాయలు పెట్టుబడి అవసరమవుతుంది

అయితే ఇక్కడ డబ్బు విషయంలో ఒక చిన్న చిక్కు ఉంది యంత్రాలు కొనడానికి డాలర్లు కావాలి అవాటిని జపానన్నా ఇవ్వాలి లేదా ఆ జపాన్ కంపెనీ అన్నా ఇవ్వాలి అందువల్ల ఇప్పుడు సమాలోచనలు పూర్తి అయితే గాని పరిస్థితులు ఏమిటో విశదం కాదు ఈ కర్మాగారం నిర్మాణానికి జపాన్ కంపెనీ గనుక ఆమోదిస్తే అప్పుడు జపాన్ ఇస్తున్న 'యెన్' బుజంలోంచి డాలర్లను సమకూర్చుకోవచ్చు అంతేగాక ఆ కంపెనీ పెట్టుబడి లోంచి గూడా వాటిని సమకూర్చుకోవచ్చు

ఈ అన్ని విషయాలను గురించి వచ్చే నెలలో టోక్యోలో మంతనాలు జరుగుతాయి భారతకు జపాన్ సహాయాన్ని గూర్చి చర్చించడానికి పోతున్న ప్రతినిధులే ఈ విషయాన్ని గూర్చి గూడా మాట్లాడతారు

మనకు అవసరమైన రాడార్ పరికరాలు పశ్చాత్యరాజ్యాలు కొంతవరకు సరఫరా చేస్తూనుంటున్నాయి. కాని ఆ సహాయం తాలూ మొత్తం అవసరాలు తీరలంటే ఈ పరికరాలను దేశంలోనే తయారు చేసుకోవలసి ఉంది

మీ దీక్ష మన దేశానికి రక్ష

జనరల్ చౌదరి

జులైలో అమెరికాకు ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 26 భారత సేనాధిపతి జనరల్ జె ఎన్ చౌధురి జులైలో అమెరికాకు పోతున్నారు అమెరికా సైనికాధికారుల ఆహ్వానం మేరకు ఆయన సైనికాధికారుల ఆహ్వానం మేరకు ఆయన ఈ యాత్ర జరుగుతున్నది.

జనరల్ చౌధురితోగూడా ఇద్దరు సైనికోద్యోగులు వెడతారు

వీరు 15 రోజులపాటు అమెరికాలో పర్యటిస్తారు.

ఉభయదేశాల సమావేశము గురించి అమెరికా రక్షణశాఖ ఉద్యోగులతో చర్చిస్తారు

గనులశాఖ

తాత్కాలికంగా స్వరణ్ సింగ్ అధ్యక్షుడు

న్యూఢిల్లీ, జూన్ 26 కేంద్రమంత్రి, ఇంధనంశాఖ తాత్కాలికంగా రైలేవంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌కు, ఇంధనశాఖ తాత్కాలికంగా శ్రీ పి వి అలగేశన్‌కు అప్పగించబడినట్లు కేంద్రమంత్రి వర్గ కార్యాలయం నేడు ఒక ప్రకటన చేసింది.

శ్రీ కె డి మాలవీయా, పార్లమెంటు సభ్యులు రాజీనామావల్ల ఖాళీలు తాత్కాలికంగా ఈ ఏర్పాట్లు జరిగాయి

శ్రీ అలగేశన్ కేంద్ర జల విద్యుత్ శాఖలో సహాయమంత్రిగా వుంటువారు.

నీఫా ప్రాంతంలో రోడ్డు నిర్మాణం

షిల్లాంగ్ జూన్ 26 నీఫా ప్రాంతంలో రోడ్ల నిర్మాణం అత్యంత శీఘ్రగతిని కొనసాగుతున్నది

పాసిఘాట్— పాంజికోల మధ్య— 60 మైళ్ల రోడ్డులో 15 మైళ్లు అప్పుడే రోడ్డు వేయడం పూర్తి అయింది అల్లాగే దూమ్ దూయా, వాంపాయ్, చల్‌ఖాన్, లేజా మధ్య 65 మైళ్ల రోడ్డు వేశారు

దర్‌దువార్— బాలక్ వంగ్‌లమధ్య 19 మైళ్ల రోడ్డు వేస్తున్నారు ఇందులో 6 మైళ్ల రోడ్డు పూర్తయింది మిగిలిన రోడ్డును గూడా పూర్తి చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి

మియాంగ్— విజాయ్ నగర రోడ్డును గూర్చిన పరిశీలన పూర్తి అయింది ఇది 90 మైళ్ల రోడ్డు త్వరలోనే ఈ రోడ్డు మీదగూడా పని ప్రారంభం అవుతుంది

పియాంగ్ నదిమీద మిరియాంగ్ వద్ద వేలాడే వంతెన నిర్మాణం పూర్తి చేయ బడింది రాకపోకలు సాగుతున్నాయి

నీఫాలో రోడ్ల నిర్మాణం నిమిత్తం 35 లక్షల 82 వేల రూపాయలు ఈ యేడు ఖర్చు పెడుతున్నారు డకోటాలు దిగేందుకు వీలుగా మనుకాపద్ద ఒక విమానాశ్రయం నిర్మించబడుతున్నది ఈ నిర్మాణం దాదాపు 60 వంతులు పూర్తి అయింది

రష్యాకు 2½ లక్షల బేళ్ల పొగాకు

కాకినాడ జూన్ 26 కాకినాడ రేవునుంచి రష్యాకు 2½ లక్షల బేళ పొగాకు ఎగుమతి చేయబడుతుందని తెలుస్తున్నది. ఈ రేవు నుంచి ఒడిస్సారేవు (స్వ)కు 20671 బేళ పొగాకును 'విశఉష' నౌకపై పంపటం జరిగింది క్రిందటినెలలో 24 వేల బేళ్ల పొగాకును ఎగుమతి చేయబడింది

నౌకరుకు సరుకు అప్పజెప్పే సందర్భములో గుంటూరు పొగాకుకంపెనీల ప్రతినిధులు, నౌకకెప్టెన్, డి ఎన్ వారాయణకంపెనీ ప్రతినిధులు వున్నారు (స్వ వి)

ప్రాతిపదిక ప్రజాస్వామ్యం

రద్దుకాదని అయూబ్

కరాచి, జూన్ 26 ప్రాతిపదిక ప్రజాస్వామ్యమును రద్దుకాబోదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మొన్న ప్రకటించారు పురపాలక సభ్యుల ప్రతినిధివర్గంలో మాట్లాడుతూ ఈ వ్యవస్థ భవిష్యత్తు గురించి వ్యాపించి వదంతులకు బాధ్యులు బయటపడ్డ రాజకీయ వాదులే వారు దేశద్రోహపూరితంగా ఈ ప్రాతిపదిక ప్రజాస్వామ్యసంస్థలు చాలా ముఖ్యమైన పాత్రవహిస్తున్నవన్నారు

కేరళ ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 26 కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి జేయ్యన కలుసుకొని ఆయనతో ఒక అరగంటపాటు మంతనాలు జరిపారు.

ముఖ్యమంత్రివీరు, ఇంకా మంత్రి మీద వచ్చిన ఆరోపణలను గూర్చి వివరణ జరిగాయని రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గోవిందన్ నాయర్ చేసిన వాదని గూర్చి ఇప్పుడు ఈగుంటూ కాంగ్రెసు అధ్యక్షునితో చర్చించినట్లు తెలియవస్తున్నది.

బొంబాయి రేవులో కార్మికుల సమ్మె

బొంబాయి, జూన్ 26 బొంబాయి రేవులో సరుకు రవాణా బోట్ల తాలూకు పనివాళ్లు దాదాపు 1500 మంది నేటి ఉదయంనుంచి సమ్మె ప్రారంభంచేసిన కారణంచేత, ఆ పడవలను నడపడానికి సిద్ధంగా వుండి వలసిందని భారత నౌకా బలానికి ఉత్తర్వులు జారీ చేయబడినాయి

ఈ కార్మికులు తమ కోర్కెలను పరిష్కర్తృత్వానికి పెట్టవలసిందిగా కోరుతూ ఈసమ్మెను ప్రారంభించారు జీతాల స్కేళ్లను సంస్కరించాలని ఉద్యోగ పరిస్థితులను బాగుపరచాలని వీరుకోరుచున్నారు ఇది ప్రధానమైన కోర్కెలు ఇవిగాక ఇతరమైన కోర్కెలుగూడా కొన్ని వున్నాయి.

ఈ సమ్మెవల్ల బొంబాయిరేవులో నౌకలలో పని పూర్తిగా స్తంభించిపోయింది అలగ్జాండ్రా, ప్రిన్సెస్, విక్టోరియా డాక్స్ లో 40 నౌకల దాకా అట్లా పడివున్నాయి పోర్టు ట్రస్ట్ వారి టగ్‌బోట్లు, లాంచీలు, డ్రెడ్జర్లు పోర్టులో పడివున్నాయి దాదాపు 12 నౌకలు డాక్స్‌లోకి తీసుకురావడం, తీసుకు పోవడం ఇవ్వాళ్ల జరగవలసి ఉంది, ఆగిపోయింది

బువర్ దీనంవద్ద నూనె టాంకర్ల లాలూకు సమలుగూడా ఈసమ్మెవల్ల నిలిచిపోయినాయి

పిండియా కంపెనీ వారి 'రాదా' నౌకా బల్లార్డ్ పయర్ మౌల్ స్టేషన్‌లో అట్లా నిలిచిపోయివుంది

వాలు రోజుల క్రిందట పోర్టు ట్రస్ట్ తాలూకు "ఫైర్‌మెన్" దాదాపు 180 మంది తమకు జీతాలు నిర్ణయించ లేదని, వేతన వివాదాన్ని పరిష్కర్తృత్వానికి పంపవలసిందని కోరుతూ సమ్మె కట్టారు పోర్టు అధికారులు ఈ సమ్మె ఆక్రమం అన్నారు దానితో నేడు ఈ సమ్మె ప్రారంభమైంది.

కావలెను

కలికిరి (చిత్తూరు జిల్లా)లో ఆంధ్ర పత్రిక, వనిత్రవారపత్రిక, భారతులను వారి క్షేత్రంత బాధ్యతలపై విక్రయించుకొనుటకు క్యూవెండరు కావలెను -

మేనేజరు
ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

కర్నూలు వేర్‌హౌస్‌మన్‌చే వ్రేలముద్ర తప్పనిసరి

కర్నూలు తాలూకా, ఉలుచాల్‌గ్రామ కాపు రమ్మడైన లేటు శ్రీ కరువ మహమ్మద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ తాలూకా కర్నూలు వేర్‌హౌస్‌లో వేర్‌హౌస్‌మన్ రసీదు నెం A001103 తి 11-1-1962 క్రింద 490 (నాలుగు వందల తొంబది) బస్తాలు మొదటిసారి ఉత కొన్నలు, వరిధాన్యమును విత్తనమే చనిపోయి నాడు. వదరు 490 (నాలుగువందలతొంబది) బస్తాల వరిధాన్యమును 1963-వ సంవత్సరము జూలై నెల 8-వ తేది తి 11 గం కు కర్నూలులో శ్రీ లక్ష్మీనారాయణ జిన్నింగ్ ఫ్యాక్టరీ ఆవరణలోయున్న కర్నూలు వేర్‌హౌస్ గోదామువద్ద బహిరంగముగా వేలము వేయబడును వదరు వేలము ఈ క్రిందివరుసు లక్కిబ్బిలిబడి జరుపబడును

(1) వేలములో పాల్గొనదలచినవారు వేలము మొదలుపెట్టక ముందుగనే కర్నూలు వేర్‌హౌస్‌మ్యాన్‌వద్ద ఒక వందరూపాయలు మొత్తము ధరావత్తుగా కట్టవలయును

(2) వివరమైన కారణములు తెలియజేయ జేయకనే వేలమునందు వచ్చిన హెచ్చుపాటను స్థిరపరచుకొంద నరియైన వ్యక్తుచే తిరిగి ఆ పరకును వేలము వేసుకనేవాళ్ళు కర్నూలు వేర్‌హౌస్‌మన్‌కు గందు

(3) వేలముపాటలో హెచ్చుపాటను స్థిర పర్చిన తొడుత హెచ్చుపాటదారు కట్టిన ధరా పట్టు ఒక వందరూపాయలు పాటసొమ్ము క్రింద మరి కట్టుకొనవలదును. వేలము స్థిరపరచిన తేదినవే వేలము పాటసొమ్ము పూర్తిగా చెల్లించి వేలము వరుకుమ యీవత్తు అతేదినవే వరకు పూర్తిగా మొత్తవట్లు రసీదు కర్నూలు వేర్‌హౌస్‌మన్‌కు యిచ్చి తీసికొనవలెను.

(4) పాటదారుడు తేదిన హెచ్చు పాటదారు వేంపాట సొమ్ము చెల్లించకపోయిన గాని వదరు పరుకు పూర్తిగా తీసికొనకపోయిన గాని, ఆతడు కట్టిన ధరావత్తు సొమ్ము కర్నూలు వేర్‌హౌస్‌మన్ దక్షుబడిపోవును ఆ పక్షాన తిరిగి వేలము వేయబడును వదరు వేలమునందు కలుగు నష్టము మొదటిపాట హెచ్చుపాటదారువద్ద, అవసరమైనచో సివిల్ కోర్టుద్వారా వసూలు చేయబడును.

(5) ఇతర పాటదారులచే చెల్లించబడిన ధరావత్తు సొమ్ము పాటపూర్తికాగానే వాపసు చేయబడును.

పి భాస్కర్‌రెడ్డి,
వేర్‌హౌస్‌మ్యాన్ కర్నూలు
ఆంధ్రప్రదేశ్ స్టేట్
వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

కర్నూలు, 24-6-63

పి టి డి పార్టుమెంటు

అప్రెంటిస్ వర్కిల్

కైర్‌టన్ అవరేటర్లుగా పనిచేయుటకు దిక్షయింపిన ఫారములో దరఖాస్తులు కోరబడు చున్నవి ఫీజు రు 150-5-160-8-240-ఇం-8-280-10-300 మరియు కూలీలు అలెమ్పులు గుర్తింపబడిన పి ఇండియన్ యూనివర్సిటీమందిగాని ఇంటర్మీడియెట్ పరీక్షలో లేక దానికి సమానమైన పరీక్షలో పొందిన మార్కుల వారాధారముగా రిక్రూట్ మెంటు జరుపబడును

1963 జనవరి 1-వ తేదినాటికి అభ్యర్థికి 18 యేండ్లు నిండియుండవలెను కాని 24 యేండ్లకు పైబడి యుండరాదు షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు హెచ్చువయోపరిమితి 5 యేండ్లవరకు పొడిగింపబడును మూడీ (స్థానిక్తవరములలోని వారికి, అండమాన్, నికోబార్ దీవులవారికి కూడా రూల్సు ప్రకారము వయోపరిమితి పడ తిరపబడును.

అభ్యర్థులు ఇండియన్ యూనివర్సిటీలో డిప్లమండియెట్ లేక ఇంటర్మీడియెట్‌గాని దానికి సమాన పరీక్షయందుగాని ఉత్తీర్ణులై వుండాలి ఫిజిక్స్ మేథమెటిక్స్‌నందు 40% మార్కులు లేక (మూడుయేండ్ల డిగ్రీకోర్సులో మొదటివంత త్సరము విజయవంతముగా పూర్తిచేసిన వారైనయెడల పై రెండువత్సరాలలో 40%) లేక రిక్రూటింగ్ రూల్సులో విధించినవేరకు ఇండస్ట్రియల్ ఫిజిక్స్ మా పొందియుండవలెను

వ్రేర్‌టన్ అవరేటర్ల కేడరులో నియమించు వారి కేటాయింపు 35 ఇందులో 10 సీట్లు షెడ్యూల్డ్ తెగల వారికిస్తి, 3 షెడ్యూల్డు కులమోతారికిస్తి కేటాయింపబడినది

అభ్యర్థులు ఫారములు మరియు యితర వివరములు కావలసినవారు పోస్టుమాస్టర్ జనరల్ ఆప్రిస్ వర్కిల్, షిల్లాంగ్ వారిఆఫీసు మందిస్తి 50న పైసలు ఇండియన్ పోస్టల్ ఆర్డర్ పంపినోందనమ్మకమిచ్చి తపారములో భర్తీచేసిన దరఖాస్తు ఫారములు ఆఫీసు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలకు 30-7-63 తేదీకి చేరునట్లు పంపినట్లయిన అప్రెంటిస్ వర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ అప్రిస్ వర్కిల్, షిల్లాంగ్ వారిఆఫీసు మందిస్తి అప్రెంటిస్ వర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ వారికి పంపబడును దిక్షిత జరుపబడ్డాక్షేపరువాత దాఖలగు టెండరు నిరాకరించబడును

DA-XVII(166)/63

మాస్కోలో ప్రపంచ మహిళల సమావేశం

సిరిమావో సందేశం

కొలంబో జూన్ 25 మాస్కోలో ప్రపంచ మహిళా సమావేశం జరుగుతున్న సందర్భంలో సింహళ ప్రధాని, శ్రీమతి సిరిమావో బండారు నాయకే ప్రపంచ మహిళలు పోరాటం సాగిస్తున్న ప్రాథమిక హక్కులను సాధించటంలో ఈ సమావేశం దోహదకారి కాగలదని ఆశిస్తూ రష్యా వార్తా సంస్థ టాస్‌కు సందేశాన్ని పంపారు

ప్రపంచ శాంతి సంరక్షణ బాలల విద్య వంటి స్త్రీలకు అవసరమైన విషయాలను సమావేశం చర్చించగలదని శ్రీమతి సిరిమావో అన్నారు ఈ సమావేశాన్ని నిర్వాటు చేసిన స్త్రీల అంతర్జాతీయ ప్రజాస్వామిక సమాఖ్యకు వారు అభినందనలు తెల్పారు సమావేశం జయప్రదం కావాలని ఆకాంక్షించారు సమావేశం నిన్న ప్రారంభమయింది

గుంటూరు, జూన్ 25: జనసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీ డా॥ రఘువీర అస్త్రికలను కృష్ణానదిలో మొన్న నిమజ్జనం చేయడమైనది 'అస్త్రికలపేటికను శ్రీ జగన్నాథరావు త్యోషి, జనసంఘం ఆంధ్రశాఖాధ్యక్షులైన శ్రీ జాపూడి యజ్ఞనారాయణకు అందజేయగా వారు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు (స్వ. వి)

శక్తి క్షీర

బలానికి ఆకలికి శక్తికి ఉత్సాహానికి మరియు మరుగుపడిపోయిన శక్తులకు ఉత్తేజకరమైన టానిక్ 50 ఔన్సుల బాటిల్ రు 3-50 పోస్టేజి అదనం

ఎమ్. ఎస్. కృష్ణారావు ఆర్థ్రలాజిక్, గుంటూరు-1

వ్యాపారము

For Ball Bearings of All Sizes (వాయండి: ది బాల్ బేరింగ్ సెంటర్ (బ్రాంచి), 1/2, అర్తిసెట్టన్ వీధి (ఏ ఆర్ & సన్సు మేనేజింగ్ మెంట్‌రోడ్, మద్రాసు-2

ఋణము పొందండి

రు 250 నుండి 10000 వరకు పెండ్లి, వ్యాపారం, ఇల్లు కారు, స్కూటర్ వగైరాలు పొందుటకు వ్యక్తులూపేక్షి మంజూర చెలానియిలో తేలికగా చెల్లింపు షరతుపై పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము వేడి ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. Kuber Finance (P) Ltd (K 44) AMRITSAR 5

ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ తాలుకాలోని శ్రీ దేవరకొండ నాగన్నగారి బ్రాహ్మణ అన్నదాన సత్రం ట్రస్టీవదికి భారీ యేర్పడివది ఈ పదవికి గుడివాడ వాస్తవ్యులైన బ్రాహ్మణులు మాత్రం అర్హులు. దరఖాస్తు పంపువారు తమ పేరు ఇంటిపేరు కులము, వయస్సు, వృత్తి నెలవారి ఆదాయము, వారికిగల స్థిరాస్తి వివరములు, పదర్తి (మ్రత్రపు కిమ్మతుమేర వివరములతో శ్రీ గుడివాడ సబ్ కోర్టువారికి ది 30-6-63 తేదీనగాని అంతకుముందుగాని చేరునట్లుగా తమ దరఖాస్తులను పంపుకోవలెను

గురజాడ వరసింహారావు,
Interium Trustee
for Sri Devarakonda Naganna Choultry, Gudivada 21 6 63

గవర్నమెంటు ఎలెక్ట్రిక్ ఫ్యాక్టరీ

బెంగుళూరు

నవరణ

ఈ ఫ్యాక్టరీవారి టికెట్ నమూనులను కొనుటకు టెండర్లు అందుకొనబడు చివరితేదీ విషయము ఇంతకుముందు పత్రికలలో సంగ్రహ టెండరు నోటీసులో 26-6-63 (మ॥ 3 గంటల వరకు) అని ప్రచురించబడినది టెండర్లు అందుకొనుటకు చివరి తేదీ 30-6-63 (మ॥ 3 గంటలవరకు) అని సవరించి వదువగోరుచు ప్రజలకు యిందువలన తెలియపరచడమైనది.

(డి పి జనవరాజ్)
జనరల్ మేనేజరు

DOCTOR
BALL PEN
MECHANISM ON TOP
Price R. 1.50
FOR QUALITY VALUE & PRICE
TWO OUTSTANDING FOUNTAIN PENS
CARAVAN
BALL PEN WITHOUT ANY MECHANISM
P. R. 2.25
Smooth writing with ease
MOTIRAM · HARKRISHINLAL
233, CUTLERY BAZAAR, BOMBAY 3

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్

నోటీసు

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్‌లో I మరియు II వ సంవత్సర ఇంటర్ గ్రేడెడ్ ఎం బి బి. ఎస్ కోర్సులో (వసేముకోరు అభ్యర్థులను ఇంటర్వ్యూకై సెలెక్షన్ కమిటీవారి యెదుట తేది 1-7-1963 ఉదయం 11 గంటలకు మెడికల్ కాలేజి వరంగల్ వద్ద హాజరుకాగోరడమైనది.

ఈ ప్రకటనద్వారా ప్రతివ్యక్తికి వ్యక్తిగతముగ తెలియపరచినట్లు భావించవలెను

(సం) పి లక్ష్మీనారాయణ,
ప్రిన్సిపల్ & ఎక్స్‌క్యూటివ్ సెక్రటరీ

25-6-63



మద్రాసువద్ద లంగర్ వేసివున్న అమెరికన్ నౌక "నోమడ్"

మదరాసువద్ద బంగాళాఖాతంలో:

ఆటోమేటిక్ వాతావరణ సమాచార కేంద్రం

మద్రాసు, జూన్ 24: అమెరికాలో నిర్మించబడిన ఆటోమాటిక్ సాధన వాతావరణ సమాచారకేంద్రం నిన్న మద్రాసులోనిది. నోమడ్ అనే ఈ వాతావరణ నౌకను అంతర్జాతీయ హిందూ మహాసముద్ర పరిశోధన తాలూకు అమెరికా వాతావరణ కార్యక్రమంలో భాగంగా మద్రాసు-పోర్టు బ్లెయిర్ (అండమాన్స్) రేవుల మధ్యలో అంకరువేసి ఉంచుతారు

మనమారు తొమ్మిదిటన్నుల బరువుగల ఇది, దీని ఇతర పరికరాలు యు ఎస్ ఎస్ స్టీల్ పైంటిస్టు అనే పడ కుల నౌకామంచి మద్రాసు రేవులో గత నారాంతంలో దించబడినవి దీనితో పాటు ఈ నౌకమంచి 10 లక్షల టన్నుల అమెరికన్ పాపాడిగూడ దించబడింది. ఈ వాతావరణ కేంద్రాన్ని "ప్రెస్టెంట్ కాన్‌విస్" అని "స్టీల్ పైంటిస్టు" నౌక తాలూకు వారికులు వర్ణించారు దీని ఆకారంధ్వనులు పీరు ఆట్లా వర్ణించారు.

ఈ కేంద్రాన్ని అమర్చే నిమిత్తం మేనేజ్ పైన్సు కౌండేషన్ తాలూకు రాబర్ట్ ఏ స్మిత్ అమెరికా వెదర్ బ్యూరో తాలూకు జాన్ మెలవి మద్రాసు వచ్చారు పిరిడ్రూ ఎంక్వాయిరీస్ నివ్వుతూలు

నోమడ్ పన్నెండు వరకూ — అంటే సముద్రం మధ్యలో లంగరు వేయటానికి పరిస్థితులు అనుకూలించేంతకూ పోర్టు పెంట్ బార్డ్‌లోని భారత నౌకాదళ కేంద్రంలో ఉంటుంది తరువాత దీనిని బంగాళా ఖాతంలో మద్రాసుకు 200 మైళ్ల దూరాన లంగరు వేస్తారు భారత నౌకాదళం ఈ పనిచేస్తుంది.

దీన్ని లంగరు వేసేపోటు నేడు తుపానులు తరచుగానున్న ప్రాంతం 'నోమడ్ ప్రతి ఆరు గంటల కొకసారి దానంతటు అదే తిరుగుతూ గాలి ఉష్ణోగ్రత, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, వాయువేగం, వాయు మార్గంగురించి సమాచారం సేకరిస్తుంది ఈ సమాచారం సాంకేతిక పదజాలంలో పార్టువేసి రేడియో ద్వారా ప్రసారం చేయబడుతుంది. ఈ ప్రసారాలు సాధారణంగా 600 మొదలు 1000 మైళ్లదాకా వినవచ్చును.

నోమడ్‌చేసే ప్రసారాలు మద్రాసులోని స్థానీయ వాతావరణ కేంద్రం అందుకోగల దనుకొంటున్నారు ఈ కేంద్రం పడి నమ్మదంలో అమెరికా వాణిజ్య శాఖ, అమెరికా నౌకాదళపు ఆయుధాల విభాగం, అమెరికా జాతీయ (మాణాల బ్యూరో ఉమ్మడిగా ఈ కేంద్రాన్ని నిర్మించినవి హిందూ మహాసముద్ర అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమంలో ఇటువంటి కేంద్రాన్ని వినియోగించటం నిదే మొదటిసారి

ప్రస్తుతం అంతర్జాతీయ హిందూ మహాసముద్ర పరిశోధన కార్యక్రమంలో అమెరికా తరపున మూడునౌకలు, అయిదు విమానాలు వాతావరణ పరిశీలన నిర్వహిస్తున్నవి ఈ కార్యక్రమం పరంగా అమెరికా త్వరలో వాతావరణ ఉపగ్రహాలను కూడా ప్రయోగించనున్నది.

జగన్నాథస్వామి రథోత్సవం

పూరి, జూన్ 23 శ్రీ జగన్నాథస్వామి రథోత్సవం నేడిక్కడ వైభవంగా జరిగింది దేశం నలుమూలలనుంచి వచ్చిన 1½ లక్షమంది యాత్రికులు ఈ ఉత్సవాన్ని తిలకించారు బలభద్ర సుభద్ర, జగన్నాథుల విగ్రహాలు మూడింటిని రథాలపై వుంచి పూరీగుంపు చేశారు చీకటిపడే వేళకు బలభద్రస్వామి విగ్రహాన్ని వుంచిన రథం మాత్రం శ్రీ జగన్నాథుని నివ నివాసానికి చేరుకున్నది మిగతా రెండు రథాలో ఆగిపోవలసి వచ్చింది

వివాహం

మద్రాసు, జూన్ 23 తత్త భూస్వాములు ఇ. వేణుగోపాలరెడ్డిగారి మేనల్లుడు శ్రీ వి మన్నారయలురెడ్డిగారి కుమారుడు అయిన చి॥ వి భక్తవత్సలురెడ్డికి ఉత్తర ఆర్కాటుజిల్లా వాణిగ్రామ నివాసులు శ్రీ ఎల్ నారాయణరెడ్డిగారి కుమార్తె చి॥ పి॥ ఎర నమ్మను ఇచ్చి జూన్ 12వ అబ్బుట్టిరేగి (వేనాంపేట)లో వైభవంగా వివాహం జరిగింది బంధుమిత్రులు, పలువురు పుర ముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు

కాంగ్రెసు వ్యవస్థలో కమ్యూనిస్టులు చొరవ

కేరళ ముఖ్యమంత్రి శంకర్ హెచ్చరిక

త్రివేంద్రం, జూన్ 24 కాంగ్రెసులోనికి కమ్యూనిస్టులు చొరబడకుండా కాంగ్రెసు కార్యకర్తలు తగు జాగ్రత్త వహించాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్ శంకర్ విజ్ఞప్తి చేశారు,

వారు నిన్న యిచట త్రివేంద్రం జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులతో జరిగిన కాంగ్రెసు కార్యకర్తలవ మా వేశంలో మాట్లాడారు

శ్రీ శంకర్ ప్రసంగసారాంశాన్ని వెల్లడి చేసే కరపత్రాన్ని సంఘం జారీచేసింది

కాంగ్రెసులో ఎలాగో స్థానం చిక్కించుకుని అల్లర్లు జేయటం కమ్యూనిస్టుల కుతంత్రమని ముఖ్యమంత్రి తెల్పారు తాము నిన్నటి విజయం అయిన వెంటనే కేరళలో ఈ విధంగా కమ్యూనిస్టులు కాంగ్రెసులో చేరటం జరుగుతున్నదని వారు చెప్పారు

కాంగ్రెసులో ఒక కమ్యూనిస్టు విభాగాన్ని జేవదీయటానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెసు కార్యకర్తలు అ మమత్తులై ఉండాలని శ్రీ శంకర్ హెచ్చరించారు కమ్యూనిస్టుల అసత్య ప్రచారానికి ప్రజలు లొంగి పోకుండా వారికి నరియైన మార్గదర్శకత్వం నూంచాలని శ్రీ శంకర్ కాంగ్రెసు కార్యకర్తలను కోరారు

వర్ణవివక్షత నిర్మూలనకు ఫ్రాన్సులో సంఘం

ఫ్రెంచివేదాంతి, రచయిత జీన్‌పాల్ సార్త్రే కృషి

పారిస్ జూన్ 24 వర్ణవివక్షత నిర్మూలన సంఘాన్ని నిర్వాటు చేసేటట్టు ఫ్రెంచి వేదాంతి, రచయిత నాటకకర్త, శ్రీ జీన్-పాల్ సార్త్రే నేడిచట పత్రికాగోష్ఠిలో వెల్లడి చేశారు దక్షిణాఫ్రికా నిగ్రోలను అణగద్రొక్కుతున్న శ్వేతజాతీయులకు ఫ్రెంచి ఆయుధాలు అమ్మకుండా నిరోధించటం ఈ సంఘం లక్ష్యాలలో ఒకటని వారు తెల్పారు

ఈ సంఘం నిర్వాహక మండలిని త్వరలో ప్రకటిస్తామని వారు తెల్పారు ఆఫ్రికాజాతీయ కాంగ్రెసు అధ్యక్షుడైన ఈ సంఘం వెలిబుచ్చబడిందని వారు తెల్పారు

దక్షిణాఫ్రికాలో నేడో, రేపో పరిస్థితులు ఘోరమైన రక్తపాతంతో కూడిన విప్లవాలలో ఒకటి మొదలుకుని రావచ్చునని బరోసా, దక్షిణ అమెరికా రాజ్యాలకు ఆఫ్రికన్ జాతీయకాంగ్రెసు ప్రతినిధి, శ్రీ రేసుండ్‌క్యువెలె వెల్లడిచేశారు



వింబుల్డన్ టెన్నిస్

ముఖర్జీ, లాల్ గెలుపు: డబుల్స్‌లో కృష్ణన్ ముల్లిగన్‌ల ఓటమి

వింబుల్డన్, జూన్ 25 —

వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు భారత ఆటగాళ్ళు జె ముఖర్జీ, ప్రేమ్‌జిత్ లాల్ తమ తమ ప్రత్యర్థులను ఓడించగా నరేష్‌కుమార్ దక్షిణాఫ్రికా ఆటగానిచే ఓడించబడినారు డబుల్స్ రెండవరౌండ్‌లో ఆర్ కృష్ణన్ (భారత్), ఎమ్ ముల్లిగాన్ (ఆస్ట్రేలియా)లను మెక్సికోమేటి ఆటగాళ్ళు ఆర్ హెచ్ ఒసూనా, ఏ పాలఫాక్స్ 6-3, 12-10, 6-8, 6-3 గేములతో ఓడించివేశారు

నేడు జరిగిన మ్యాచీలలో ముఖ్యమైన వాటి ఫలితాలు దిగువ తెల్పబడినవి (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు),

పురుషుల సింగిల్స్—

జె ముఖర్జీ (భారత్) రోడ్రిగెజ్ (చిలి) 6 2, 6-4, 6-8, 8-10, 6-4 మొదటి రౌండ్

పి లాల్ (భారత్), కె నైపివన్ (ఫిన్లాండ్) 6-3, 6-4, 6-1 మొదటి రౌండ్

జి ఎల్ పోర్టెస్ (దక్షిణాఫ్రికా) నరేష్ కుమార్ 6-4 6-4, 6 3

మైలర్ (బ్రిటన్) పెగాల్ (దక్షిణాఫ్రికా) 3-6 6-2 6-3 6 0

ఎమ్ పంటూసా (స్పెయిన్): పి రోస్సి (ఆస్ట్రేలియా) 6-4 6-4 6-1

నూరోంబాసు (ఆస్ట్రేలియా) హెల్ బ్రాండ్ (ఆస్ట్రేలియా) ఓడించి టెన్నిస్ వర్గాలను ఆశ్చర్య చకితులను చేశారు

రహీం కటుంబానికి సహాయం

హైదరాబాద్ జూన్ 25 అధ్యక్షుడు శ్రీ ఎస్ తాసుపంద్రారెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి సమావేశం వారు యిక్కడ మాచేశమ్మ (ప్రసిద్ధ ఫుట్‌బాల్ క్రీడకుడు ఎస్ ఏ రహీం మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది.

రహీంపై ఆధారపడి వున్నవారికి 2000 రూపాయలు మంజూరు చేసింది ఆయనపిల్లలు చదువుకొనే సాగించేందుకు వీలుగా ఉపకార వేతనాలు యివ్వవలసిందని ప్రభుత్వాని విజ్ఞప్తి చేసింది.

లార్డ్స్ టెస్ట్ క్రికెట్ పోటీ "డ్రా"

లండన్, జూన్ 25: లార్డ్స్‌లో నేడు సమాప్తమైన రెండవ టెస్టు క్రికెట్‌పోటీలో ఇంగ్లండు, వెస్ట్ ఇండీస్‌లు రెండింటికీ విజయావకాశం వున్నప్పటికీ వాటిని జారవిడుచుకొనడంతో అభిమానులకు కొంత ఆశాభంగం కలిగింది అయితే చివరిక్షణంవరకు జయాపజయాలు ఎవరికి దక్కగలవో తెలియక రక్తితో పోటీసాగింది

ఇంగ్లండుకు విజయానికి మరి ఆరుగురు అవసరమై వుండగా వెస్టిండీస్ బౌలింగ్‌కు ఉపక్రమించారు వెస్ట్ ఇండీస్ ఇంకొక్క వికెట్ పడగొట్టివుంటే వారికి విజయంలభించి వుండేది

ఇంగ్లండు పడవ బ్యాట్స్‌మన్ డేవిడ్ అస్లిన్ బంతిచెయ్యబడిన బంతిని ఢాటిగా కొట్టగ, బ్యాటుతో బంతి ఆపారు అంతటితో గేము "డ్రా" అయి ది అయితే లోగడ మెల్బోర్న్‌లో ఆస్ట్రేలియా-వెస్ట్ ఇండీస్ మ్యాచిస్కూడ నరిసమానంగా అంతమైన విషయము అంతంవరకు దేశపులకాంక్షితంగా సాగిన మ్యాచి ఇదేనని చెప్పవచ్చు

స్కోరుబోర్డు: వెస్ట్ ఇండీస్-301; 229

ఇంగ్లండు:-297 తొమ్మిది వికెట్లకు 228

ఇంగ్లండు రెండవ ఇన్నింగ్స్‌లో బారింగ్టన్ 60, కోడ్ 70 పరుగులు చేశారు పోల్ 93 పరుగులకు వాలుగు వికెట్లు, కిగ్రిపిల్ 59 పరుగులకు మూడు వికెట్లు పడ్డవారిగా.

ఆర్జెంటీనా న్యాయ మంత్రి రాజీనామా

ప్రభుత్వ ఉత్తర్వులపట్ల నిరసన

బ్యూనస్ ఐరెస్ జూన్ 24 ఆర్జెంటీనా న్యాయశాఖామంత్రి పెనార్‌జోస్ ఫుంటూనో అస్వీగుటూ నేడు తమ పదవికి రాజీనామా యిచ్చారు సర్వత్రిక ఎన్నికలు జరగటానికి యిక 13 రోజులు మాత్రమే ఉన్నది

అధ్యక్షుని కలుసుకున్నతర్వాత పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ వారు ఎన్నికల్లో వ్యతిరేకించిన పార్టీల అభ్యర్థులు పోటీ చేయకుండా నిరోధిస్తూ ఇటీవల ప్రభుత్వం డిక్రీలు జారీచేయటం తమ రాజీనామాకు ముఖ్యకారణమని తెల్పారు

మ్యాడిడ్‌కు వరారియైన మాజీ యంత్రి జాన్ పెరాన్ మద్దతుదారులు అధ్యక్షుడికి పోటీ చేయకుండా నిషేధిస్తూ ప్రభుత్వం డిక్రీలు జారీచేయటంతో గందరగోళం చెలరేగుతున్నది ఎన్నికలు వాయిదావేయటాయని క్రిందటి వారం యిచట వుకార్లు లేవాయి

ప్రభుత్వడిక్రీలు న్యాయసమ్మతమా కాదా అనేవిషయాన్ని కోర్టులింకా పరిశీలిస్తున్నాయి

అన్ని తగాదాలకు భావే మధ్యవర్తిత్వం

ప్రార్థనాసభలో ప్రసంగం

కలకత్తా, జూన్ 25: ఎటువంటి తగాదా పరిష్కారానికైనా తాను మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా వున్నానని ఆచార్య వినోభాభావే నిన్న ఇచ్చట ప్రార్థనా సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

"అది తగాదా కావియండి, సమస్య కావియండి, దాన్నిపరిష్కరించడానికి నాకర్తవ్యం పరం నహాయంచేస్తాను ఆ తగాదా స్థానికమైనదైనా, జాతీయమైనదైనా, అంతర్జాతీయమైనదైనా, నేను సిద్ధమే" అన్నారు

చైనా-భారతదేశం, పాకిస్తాన్ — భారత దేశం తగాదాలను గురించి మాట్లాడుతూ, ఈ తగాదాలలో ఉభయపక్షాలు కూర్చుని ఇచ్చి పుచ్చుకునే పద్ధతులపై తమ సమస్యలను పరిష్కరించుకోవడం మంచిదని ఆచార్య భావే సూచించారు

శ్రీ భావేతో నిన్న శ్రీ జి డి బిర్లా మంతనాలు జరిపారు.

కొంతమంది అధ్యాపకులు సంఘ సంస్కారణలు గూడా ఆయనను కలుసుకున్నారు.

జులై 1 నుంచి కర్నూలు జిల్లాలో బస్సులు జాతీయం

మందు 64 రూట్లలో అమలు: త్వరలో మద్రాసు-బెజవాడ సర్వీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు జూన్ 25:

జులై 1 నుంచి కర్నూలుజిల్లాలో బస్సురూట్లు జాతీయం చేయబడుతున్నాయని, ముందు 64 రూట్లలో రోడ్డురవాణాసంస్థ తన బస్సులను నడిపిస్తుందని ఆ సంస్థ అధ్యక్షులు వైస్ అడ్మిరల్ ఆర్ డి కటారి నేడు పేర్కొన్నారు

ఈ మొదటిదశలో 17576 మైళ్ళ బస్సులు తిరుగుతాయని, పూర్వకన్నా సీట్ల సంఖ్యగూడా అధికంగా వుంటుందని ఆయన వెల్లడిచేశారు పూర్వం ఇదేరూట్లపై సీట సంఖ్య 6500 వుండేది ఇప్పుడు 7351 అవుతుంది అన్నారు

ఇందువిషయిత్తం అప్పుడే కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోనిలో డిపోలు నిర్మించబడినాయని రెండోదశను అరంభించడానికి వీలుగా ఆత్మకూరు, నంద్యాల, అళ్లగడ్డలవద్ద గూడా డిపోలు నిర్మించబడుతున్నాయని, ఇవి పూర్తి అయిన అనంతరం ఈ సంవత్సరం అంతంలోను, వచ్చేసంవత్సరం ప్రారంభంలోనో, ఈ రెండోదశ గూడా ప్రారంభించబడుతుందని చెప్పారు

విజయవాడ మద్రాసు సర్వీసు

విజయవాడ — మద్రాసుల మధ్య బస్సు సర్వీసు ఏర్పాటు మ గురించి మాట్లాడుతూ ఇందుకు అవసరమైన లాంఛనాలన్నీ పూర్తిగానే ఇది ప్రారంభించబడుతుందని శ్రీ కటారి చెప్పారు రాత్రి సర్వీసులు బాగా మనిచేస్తున్నాయని, ఇప్పుడు నరసరావుపేట-హైదరాబాదు, తిరుపతి — విజయవాడ సర్వీసులను ప్రారంభించాలని ఆలోచిస్తున్నాయని ఆయన వెల్లడి చేశారు

విజయవాడలో శిక్షణ కేంద్రం

మోటారు మెకానిక్కులకు, డిపో సిబ్బందికు, డిపో సూపరింటెండెంట్లకు శిక్షణ ఇచ్చేందుకుగాను విజయవాడలో ఒక పాఠశాల ప్రారంభించబడిందని త్వరలో 'కాలంలోను మూడేసి నెలలచొప్పున శిక్షణ ఇవ్వబడుతుందో, ఒక్కొక్కసారి 25 మందికి చొప్పున ఒక్కొక్క విభాగంలో శిక్షణ లభిస్తుందని, ఇట్లా నుశిక్షితుల అవసరం తీర్చుకోడానికి ప్రయత్నం జరుగుతున్నదని ఆయన తెలియజెప్పారు

తెలంగాణాలో కన్నా ఆంధ్రప్రాంతంలో బస్సులు తొందరగా దెబ్బతింటున్నాయని. ఇందుకు ఆంధ్రప్రాంతంలో రోడు బాగుండక పోవడమే కారణమని ఆయన చెప్పారు విడి సామానులు పగిగ్గా దొరకడంలేదని, కొన్నిసందర్భాలలో బజారులోనాటిని కొనవలసివస్తున్నదని అన్నారు

మార్కెట్ ధరలు

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూన్ 26

వెండి 1 కిలోగ్రాం	రు 232 00
వెండి (విల రధర) 10 గ్రా	రు 2.35

వేరుశెనగ నూనె

మద్రాసు కిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి	రు 184 00

వేరుశెనగపిండి

(72 కిలో గ్రాముల బస్తా)	29-00

ఆముదం

(100 కిలోగ్రాం) తిరువణ్ణామలై	రు 148 00

వేరుశనగకాయలు

(మేలురకం వంట 80 కిలోగ్రాం)

బోల్డు	80—00
మీడియర్	78—00
ఎండుకాలపు వంట	75—50

కొబ్బరినూనె

(16 5 కిలోగ్రాం)

కోచిన్ యం యన్	రు. 48—50
ఆలెప్పీ	రు. 47—50
రా	రు 47—50

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 25 అక్టోబరు వాయిదాధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	32 95
ముగింపు ధర	33 0'

ముగ్గురు ఆఫ్రికన్లకు యావజ్జీవ ఖైదు

ప్రిటోరియా, జూన్ 24 హింసాకాండలకు తూమకున్న నేరానికి నేడిచట సుప్రీం కోర్టు ముగ్గురు ఆఫ్రికన్లకు ఆజన్మాంత కారాగార వాస్తవ్య విధించింది. మరో 7 గురికి అందురికీ కలిపి మొత్తం 73 ఎళ్ళ కైదుశిక్ష ధించింది

ఒక నిందితుని పేరు ఇంజాపు కాలేదు. అతనిని వి విచారించ లేదు.

నిందితులు నిషేధించబడిన పాన్-ఆఫ్రికన్ కాంగ్రెసు సభ్యులని వారు వాదించారు, పి కె. లెబెలో వంకేతం యివ్వటంతో దేశమంతటా శ్వేతజాతీయులపై దాడి జరపటానికి పథకం వేసుకున్నారని వ్యాయమూర్తి తెల్పారు.

పోలీసులు తగు సమయంలో చర్యతీసుకుని ఉండకపోతే లెబెల్లో దక్షిణాఫ్రికాలో పొరాటం జరపటానికి తగు ఆయుధాలు లేవు పేనమ వంపివున్నట్లు యితే ఎంత రక్తపాతం సంభవి చేదో చెప్పలేము అని వ్యాయమూర్తి అన్నారు.

యావజ్జీవ ఖైదుపడిన/ముగ్గురి

అక్రమంగా వలస వచ్చిన వారికి రక్షణ ఏమిటి?

రాజ్యాంగరీత్యా లేదు: భుట్టో ఆరోపణలకు విదేశాంగశాఖ ప్రతినిధి సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 25

పాకిస్తాన్ నుంచి అక్రమంగా వలసవచ్చినవారు భారత రాజ్యాంగం నుంచి పౌరసత్వపు చట్టంవలనగాని అల్పసంఖ్యాకుల గురించిన పాక్-భారత వప్పందంవలనగాని రక్షణపొందే అవకాశం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు

"విదేశీయులు ఏ జాతివారువారనే, వారు విదేశీయులే అవుతారు వారికి వర్తించేది విదేశీయులకట్టుం మాత్రమే" అని స్పష్టం చేశారు.

అస్సాం, త్రిపుర, పశ్చిమబెంగాల్‌లో పాకిస్తానీలు అక్రమంగా ప్రవేశించడం గురించి పాక్ విదేశమంత్రి శ్రీ భుట్టో ఈ నెల 12వ పాకిస్తాన్ పార్లమెంటులో భారత్‌పై చేసిన ఆరోపణలు దృష్టిలో వుంచుకుని వ్యాఖ్యానించారు సమితి మానవహక్కుల ప్రణాళిక దొంగ రవాణాదారులకు, అక్రమ వలసదారులకు, నేరదుమామకుని పొచ్చుకుపోవ్వేవారికి వర్తించనటి వివేశాంగ ప్రతినిధి వివరించారు. సైన్య కుట్రతో వలస వచ్చినవారిని వెళ్లగొట్టుతున్నారన్న భుట్టో ఆరోపణ పస్తావిస్తూ విదేశీయులను పంపివేయడం ప్రభుత్వ బాధ్యత అని, భారతదేశంలో ఏ రాష్ట్రానికీ సైన్యం అంటూ లేదని అన్నారు.

"అస్సాం, త్రిపురలనుంచి వెళ్లిపోయిన వారిలో చాలామంది స్వచ్ఛందంగా ఎట్టి పత్రిదులూ లేకుండా వెళ్లినవారే. తమ అక్రమంగా వలసవచ్చిన సంగతి బయటపడిందని గ్రహించినవెంటనే ఆ బాధకు జవం వేకొంది తిరుగు ప్రయాణంసాగించారు రష్యా ప్రభుత్వాలు కేవలం తాళీదులు లందజేశాయి

ఇక తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులపై ప్రతీకారం విషయం అక్కడ వారిని వీరంతరం ఇబ్బందిపెట్టేవిధంగా అమలులో వుంటవేవున్నది. విభజన జరిగినప్పట్నుంచి 3540000 మంది మైనారిటీ తరులు తూర్పు పాకిస్తాన్‌నుంచి గెంటివేయబడ్డారు 1950 నుంచి 2723000 మంది స్వస్థలాలు విడిచిరావలసి వచ్చింది వచ్చిన పాకిస్తాన్‌లో ఈ పరిస్థితి ఇంకా ముందే తలిందని మొత్తం హిందువులు, సిక్కులు, బౌద్ధుల సంఖ్యలో ఇలా పాకిస్తాన్‌నుంచి వచ్చినవారు"

"పశ్చిమ భారత్‌నుంచి తిరిగి వెడుతున్న పాకిస్తానీలను అచటనుంచి వచ్చివేసిన అల్పసంఖ్యాకుల అప్రస్తావనలు వస్తుగిచ బడుతున్నాయి కావలసిన్తే పాక్ విదేశాంగమంత్రి ఈ విషయమై దర్యాప్తు చేయవచ్చు"

"శ్రీ భుట్టో చేసిన ప్రసంగం యదార్థాలను గమనించి చేసినట్టిదికాదు అందుకే అలాంటి పరిస్థితికి ఆయన నిర్లక్ష్యాలు విరుద్ధంగా వున్నాయి."

"కాశ్మీరు వగయిరా వ్యవహారాల పర్యవందర్భంలో తాము అక్రమ వలసదారుల విషయం చర్చించి నిర్ణయించేందుకు సంయుక్త విచారణసంఘం వేయాలని పలుమార్లు భుట్టో చెప్పుకున్నారు కాని ఇది సరికాదు ఆయన ఆ ప్రతిపాదనే చేయలేదు అధికారుల స్థాయిలో ఉభయ ప్రభుత్వాలు ఈ సమస్యను చర్చించాలి కూడా తాము మాచించినట్లు చెప్పడంలేదు ఇది విజ్ఞంకాదు"

"రావల్పిండిలో జరిగిన ప్రారంభ సమావేశంలో భారత ప్రతినిధి పర్యవాయకుడు కాశ్మీర్‌తోపాటు అన్ని ముఖ్యసమస్యలు పాక్ అక్రమవలస గురించికూడా-ఉభయమంత్రులు చర్చించాలని మాచించారు మళ్లీ మళ్లీ ఆ ప్రయత్నమే భారత ప్రతినిధివర్గం చేసింది పరిష్కారం విభేదాలు గురించికూడా చర్చ జరిపించాలని మాచింది. జరిగిన యదార్థం ఇది"

స్టాక్‌హోంలో రష్యా గూఢచారి అరెస్టు

స్టాక్‌హోం, జూన్ 25 స్వీడన్‌లో ఇప్పటికి 15 ఏళ్లుగా రష్యాకు గూఢచారిగా పనిచేస్తున్నాడనే ఆరోపణపై కర్నల్ స్టిగ్ వెన్నర్‌స్ట్రోం అనేవ్యక్తిని స్వీడిష్ విదేశాంగశాఖ ప్రకటించింది



దక్షిణాఫ్రికా జాతివివక్షల విధానాలు పరిశీలించే ప్రత్యేక సంఘానికి ఒక అమెరికన్ పౌరుడు దక్షిణాఫ్రికా విద్యావిధానాన్ని విరసిస్తూ దరఖాస్తు పంపబోకాడు. ఈయన పేరు హోరేస్‌మాన్ బాండ్ అట్లాంటా విశ్వవిద్యాలయ అధ్యక్షులు సమావేశానంతరం శ్రీ బాండ్ (కుడివుంచి మూడవవారు) కుమారి కార్మెల్ సిమన్స్, యం. పెడనో (సమితి అధికారి) ఈమగ్ యన్ రెడ్డి (ప్రత్యేకసంఘ ప్రధాన కార్యదర్శి) ఎ. పలుస్వీ (ఉపప్రధానకార్యదర్శి) రాం మల్ హోత్రాలతో పరస్పరం అభిప్రాయాలు తెలుపుకున్నారు

బొకారో కర్మాగారానికి పెట్టుబడి:

అమెరికాతో విభేదాలు లేవని భారతప్రతినిధి వివరణ

తృతీయ ప్రణాళిక సర్దుబాట్లపై ఢిల్లీ ఆలోచన: సైనిక అవసరాలు తీర్చేందుకు అమెరికా సిద్ధం

న్యూఢిల్లీ, జూన్ 25:

బొకారో ఉక్కు కర్మాగారానికి పెట్టుబడులు సమకూర్చడంపై అమెరికా, భారతప్రభుత్వాల మధ్య ఎట్టి అభిప్రాయ భేదంలేదని, విదేశాలనుంచే సహాయం రావాలా అన్న విషయంపై కూడా భేదాభిప్రాయం లేదని ఆర్థికశాఖ ప్రతినిధి నే డిక్కడి విశదంచేశారు.

తృతీయప్రణాళికకు అవసరంగాగల విదేశీ ద్రవ్యం వివరాలు అంతర్జాతీయ ఆర్థిక సహాయసంస్థకు భారత్ ఇటీవల నివేదించింది అందులోనే బొకారో ప్రాజెక్టుకు కూడా చేర్చారు.

బొకారో కర్మాగారనిర్మాణానికి అమెరికా కనక పెట్టుబడిపెట్టవలసివుంటే భారత్ ఆర్థికాభివృద్ధి పథకాలకు అమెరికా ఏటా కేటాయించే మొత్తంలో కొంత దీనికి తరలిస్తారని వేరే చెప్పనవసరంలేదు

అమెరికా ఎంత సహాయంచెయ్యగలదో ఇదమిద్ధంగా చెప్పలేనప్పటికి ఇప్పుడు తలపెట్టబోతున్న బొకారో ప్రాజెక్టు వెలకట్టేందుకు విదేశసహాయం సమకూరేలా చేయగలమని అమెరికా అనుకుంటున్నట్లు అభిప్రాయపడుతున్నవి

తృతీయప్రణాళికలో సర్దుబాట్లు

బొకారో ప్రాజెక్టును మొట్టమొదట సమర్పించినప్పుడు 13 లక్షలటన్నుల ఉక్కు ఉత్పత్తిని ఉద్దేశించారు అయితే అమెరికా ఉక్కుప్రవీణులున్ని పరిశీలనకు అరిపిన మీదట ఉత్పత్తిలక్ష్యం చాలా హెచ్చుగా పెరిగింది నిర్మాణవ్యయంకూడా చాలా హెచ్చు పెరిగింది

తృతీయప్రణాళిక చివరి సంవత్సరంలోను, చతుర్థప్రణాళికాకాలంలోను చాలా ఎక్కువగా విదేశీద్రవ్యం అవసరంకాగలదన్న కొంటున్నారు బొకారో ప్రాజెక్టును తీసుకొనే సమయంలో తృతీయప్రణాళికలో వెయ్యదగు సర్దుబాట్లు గురించి భారతప్రభుత్వం ఇప్పుడు ఆలోచిస్తూ వున్నది

అమెరికానుంచి 'రెండవ ప్రవేశపెట్టబడ్డం' భారత్‌కు లభించే అగత్యంగురించి అమెరికా రాయబారి శ్రీ కె కె గాల్‌బ్రెయిత్‌తో కేంద్ర ఉక్కుశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంచర్చించారు తిరిగి వారు భయపడుతూ ఈ విషయమై చర్చించగలరని తెలుస్తున్నది

కర్మాగారనిర్మాణానికి సహాయపడ వలసిన అమెరికా అనుకుంటున్నట్లు అభిప్రాయపడుతున్నవి

ఆయుధాల సప్లయి

ఇక సైనిక సహాయం విషయంలో అత్యవసరాలు అమెరికా చాలావరకు తీర్చగలదని ఈ వర్గాలే భావిస్తున్నవి

కొన్ని రాజకీయ కారణాలవల్ల, సాంకేతిక ఇబ్బందులవల్ల భారత్‌కుచేసే సహాయం సైన్యపరమైన వెలువడలేదని వ్యతిరేకులు ఒక్కసారిగా విరుచుకుపడడానికి వీలులేకుండా మొదటిగా అమెరికా తన ఆయుధ సహాయం విషయమై కైటపెట్టగలదని భావిస్తున్నారు

అమెరికా విదేశాంగశాఖాధికారులు, రాయబారి గాల్‌బ్రెయిత్ ఒక్కొక్కప్పుడు ఖిన్నాభిప్రాయం వెలిబుచ్చుతున్నట్లు సైనిక కన్సల్టెన్సీ భారత్, అమెరికా ప్రతినిధియాన్ని కూడగట్టుకోవేందుకు వారు ప్రయత్నిస్తున్నారని గట్టిగా చెప్పవచ్చు.

చైనాను నిల్వరించేశక్తి వచ్చేదాకా అత్యవసరస్థితి తప్పదు

ముస్సీ వివరణ: తిరిగి దాడిజరిగేవీలులేని ప్రకారం దేశాన్ని పటిష్టంచేసుకోవాలి

బొంబాయి, జూన్ 25:

దేశం చైనా సవాలును ఎదుర్కొనగల స్థితికి వచ్చేవరకు అత్యవసర పరిస్థితి కొనసాగవలసిందేనని స్వతంత్రపార్టీ నాయకుడు, శ్రీ కె ఎం మున్షీ నేడు అభిప్రాయపడ్డారు:

చైనా భారత్‌పై దండెత్తే అవకాశం యివ్వకుండా దేశాన్ని సైనికంగా పటిష్టం చేసేంతవరకు ప్రమత్త అత్యవసర పరిస్థితి కొనసాగటం అవసరమని వారన్నారు

బొంబాయి రోటరీక్లబ్ జరిపిన విందు సమావేశంలో శ్రీ మున్షీ అత్యవసరపరిస్థితి గురించి మాట్లాడారు

చైనా తిరిగి దాడిచేసే అవకాశం, దాడి చేస్తే నిలువరించటానికి భారత్‌కు తగినంత శక్తిలేకపోవటం ఈరెండిటివల్ల ప్రమాదం అత్యవసర పరిస్థితిని తొలగించే వీలులేదని వారు తెల్పారు

భారత్-చైనా సంపూర్ణ ప్రజాస్వామ్యం, నిరంకుశత్వం, ఆధ్యాత్మిక, నాస్తిక తత్వాల మధ్య నలుగుతున్న పోరాటమని వారన్నారు ఈ సందర్భంలో వారు భారత్‌ను పటిష్టం చేయటానికి ప్రజలు పెరిగిన సమ్మెలు భారాన్ని మోయటానికి సిద్ధంగా ఉండాలని కోరారు.

విస్తరాజ్యాలలో సైతం రక్షణరంగానికి జాతీయాదాయంలో 8 శాతం కేటాయిస్తున్నారని భారత్ యింతవరకు రక్షణకు 2½ శాతాన్ని మాత్రమే ఖర్చుపెడుతూ వచ్చిందని తమదాదాదాని 5 శాతానికి మాత్రమే పెంచిందని వారు తెల్పారు

రాజకీయాల్లో, ఆర్థికరంగంలో రక్షణ సరాలను గుర్తించి కృషిచేయాలని వారు కోరారు కులమత, భాషాతత్వాలను పొగొట్టుకొనటానికి సైనికాదాదిమంచి అవకాశాన్ని యిచ్చిందని వారన్నారు.

(వజలు మితవ్యయాని) పొటించాలని ఎవరేని తాగాలని చేయాలనివారు విజ్ఞప్తి చేశారు సర్వం త్యాగం చేయటానికి మనుకాడి విదేశాలను సహాయం కోరటంలో ప్రయోజనం ఉండదని వారు తెల్పారు శక్తివంతమైన దేశం మాత్రమే విదేశీ దురాక్రమణను, స్వదేశం అల్లర్లను అరికట్టగలదని వారు చెప్పారు

అత్యవసర పరిస్థితి మన ఉత్పత్తిని పెంచిందని వారు తెల్పారు

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన కొన్ని అంశాలు తాత్కాలికంగా రద్దుచేయటం మంచిదేనని వారు సమర్థించారు ప్రభుత్వం ఈ చర్య తీసుకొనకపోతే ద్వేష విద్రోహ చర్యలను అరికట్టే అవకాశం ఉండకపోయేదని వారన్నారు

రోటరీక్లబ్ అధ్యక్షుడు, డా. జె. ఎఫ్ బల్సారా సభకు అధ్యక్షత వహించారు.

ఇజ్రాయిల్‌లో కొత్త ప్రభుత్వం

నాల్గుపక్షాలతో ఏర్పాటు

జెరూసలెం, జూన్ 25 8 రోజుల క్రితం రాజీనామా యిచ్చిన శ్రీ డేవిడ్ బెన్ గురియన్ మంత్రిమండలి స్థానంలో కొత్త సంకీర్ణప్రభుత్వం ఏర్పడింది సర్దుమ ఇజ్రాయిల్ ప్రధానమంత్రిగా విధుమించబడిన శ్రీ లెవి ఎష్కాల్ నిన్న పార్లమెంటుకు సమర్పించారు

కొత్త ప్రభుత్వంలో పాత ప్రభుత్వంలో వాలుగుపక్షాలకు ప్రాతినిధ్యం ఉంది అని కార్మిక మపాయ్, తీవ్రవాద ఆహ్‌దూత్ హావోదా, జాతీయ మతపరమైనవి, నల్లి ఆగుదాత్ క్రిక్

చాలామంది మంత్రులకు పాత ప్రభుత్వంలోనికాలే యివ్వబడ్డాయి

మపాయ్ పార్టికి చెందిన పాతమంత్రులకు దక్కిన విజయంగా కొత్త ప్రభుత్వాన్ని పరిగణిస్తున్నారు

కోట్ల కొలదీ ప్రజల నశింపు

యుద్ధ ప్రమాదంపై కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, జూన్ 24:

కొత్తగా ప్రపంచ యుద్ధమంటూ సంభవిస్తే, కోట్ల కొలది ప్రజలు నశిస్తారనీ, మనము మామూలుగా వ్యవహరించే యీ 'నాగరికత'లో చాలావరకు ధ్వంసమైపోతుందనీ సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడు హెచ్చరించారు

"అది మారణ హోమానికి దారితీసే రాకెట్ అణు యుద్ధంగా పర్యవసిస్తుంది" అని కమ్యూనిస్టు ప్రాబల్యంలోని ప్రపంచ మహిళామహాసభ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కృశ్చేవ్ వ్యక్తంచేశారు.

యుద్ధాన్ని నివారించటానికి సోవియట్ యూనియన్ సాయశక్తులా కృషిచేస్తుందని హామీయిస్తూ, రష్యా, శాంతియుత సహజీవన విధానాన్నే కొనసాగిస్తుందని ఆయన పొక్కి చెప్పారు.

చైనా కమ్యూనిస్టులు పేరుపెట్టి చెప్పకపోయినప్పటికీ ఆయన ఉద్ఘాటించిన శాంతియుత సహజీవన విధానం పెకింగ్ సిద్ధాంతాన్ని సూటిగా ఖండిస్తున్నది. అదేవిధంగా చైనీయులు త్రోసిపోసే అణుయుద్ధ భయాలను గురించిగూడా ఆయన ప్రస్తావించకుండా గమనార్హం

అమెరికా సామ్రాజ్యవాద శక్తులనుగూడా ఆయన విమర్శించారు

బడ్జెట్ తయారీకి వర్తకుల సహాయం

కెనడా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

ఒట్టావా, జూన్ 25: బడ్జెట్ తయారు చేయటంలో వ్యాపారస్థుల సహాయం తీసుకోవాలని, ఆ రీత్యా ప్రతిపాదనలు రావాల్సిన్నంగా ఉండాలన్న కట్టుబాటు భగ్నమయిందనీ అంటూ ప్రతికూలపక్షాలవారు నిన్న శ్రీ లెస్టర్ పియర్సన్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు

తీర్మానానికి అనుకూలంగా 73 ప్రతికూలంగా 113 ఓట్లు వచ్చాయి. శ్రీ లెస్టర్ పియర్సన్ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవటం అప్పుడే ఇది మూడవసారి

ప్రతికూల పక్షాలవారు విమర్శకు ఇవాళగా ఆర్థికమంత్రి వాల్టర్ గోర్డన్; ఆ వ్యాపారస్థులు రావాల్సిన కాపాడుకొనేందుకు ప్రయత్నం చేశారనీ, కాబట్టి తాము రాజీనామా ఇచ్చేదనీ అన్నారు బడ్జెట్ లీకూరీలో ఆర్థిక మంత్రి టోరంటోలోని ముగ్గురు వ్యాపారస్థుల సహాయం స్వీకరించారు

మార్కెట్ ప్రాంతాలమీదుగా రాజధానిలోకొత్తబస్సురూట్లు

రాష్ట్ర రవాణాసంస్థ నిర్ణయం: రేట్ల హెచ్చింపుపై కటారీ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 25:

జూలై 1 నుంచి జంటనగరాలలో దాదాపు అన్ని బస్సులను కలుపుతూపోయే విధంగా బస్సులను నడిపించడానికి రాష్ట్ర రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు నిశ్చయించినట్లు ఆ కార్పొరేషన్ అధ్యక్షులు వైస్ అడ్మిరల్ కటారీ నేడు వెల్లడిచేశారు.

ముందు ఈవిధంగా రెండు బస్సులు నడుపబడుతాయని, ఉదయము, సాయంత్రము మార్కెట్లకు పోయేవారికి ఇవి చాలా వీలుగా వుంటాయని గూడా ఆయన చెప్పారు

ఈ బస్సుల రూటు ఈవిధంగా వుంటుంది, కోఠిదగ్గర బయలుదేరి ఈ బస్సు ఆదిక్కు, నాంపల్లి, వర్డార్ పటేల్ విగ్రహం, బషీర్‌బాగ్‌ల మీదుగా తిరిగి ఆదిక్కుకు వస్తుంది

బస్సురేట్ల సమస్య

రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ కార్యక్రమాలను గురించి వైస్ అడ్మిరల్ శ్రీ కటారీ నేడు పత్రికా విలేకరులతో గోష్ఠి జరిపారు ఈ సందర్భంలో ఆయన బస్సురేట్ల హెచ్చింపు విషయమై గూడా మాట్లాడారు కనీస రేటు 10 పయాసాలనుంచి 75 పైసలకు హెచ్చింపడానికి తమ కార్పొరేషన్ నిర్ణయించుకున్నదని, ఈ మధ్య హెచ్చించిన సమ్మెలవల్ల, ఇంకా ఇతర కారణాలవల్ల ఈ కార్పొరేషన్‌కు నష్టాన్ని కష్టాన్ని తట్టుకోడానికిగాను ఈ రేట్లు హెచ్చింపబడుతున్నాయని ఆయనవివరించారు.

"ఈ సమ్మెలు లేకపోయినట్లయితే కోటి రూపాయల సైచిలకు ఖర్చవుతుంది అందువల్ల స్టేజీవారీగా రేట్లను పెంచవలసి వస్తున్నది. ఇది మైలుకు 6 పయాసాలనుంచి పెంచవచ్చు వుంటుంది. ప్రస్తుతం వున్నదానికన్నా ఇది ఒక పయాసాపైసా ఎక్కువ విషయం ఏమంటే రేటు మళ్లా హెచ్చించినా ఖర్చుయిపోవుదు అదాయం 90 లక్షలకు మించి వుండదని అంచనా వేస్తున్నాము. ఖర్చులు కోటికి మించి తేలుతున్నాయి" అన్నారు.

బస్సురేట్ల హెచ్చింపు ఆలోచన ఇప్పటిది కాదని, అదివరకటినుంచీ ఇది ఆలోచనలో వున్నదనీ, అయితే కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ల అనంతరం వెంటనే నిర్ణయం చేయవలసి వచ్చిందని శ్రీ కటారి తెలియజేశారు.

ఈరేట్ల హెచ్చింపుకు ఇంకో కారణాన్ని గూడా ఆయన ఈ సందర్భంలో మినహాంచారు పరుకు రవాణాపై రైలురేట్లు పెరగడంవల్ల పెట్రోలు, ఆయిల్, ఇంకా ఇతర సామాగ్రుల ధరలు పెరిగిపోయినాయి. అట్లాగే విడి సామానుల ధరలుగూడా పెరిగాయి ఇందువల్ల గూడా ఈ రేట్లను పెంచవలసి వచ్చిందని అన్నారు -

ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ రేట్లు పెరగడంలేదని, గుజరాతు, మహారాష్ట్ర, మైసూరు మొదలైన రాష్ట్రాలలో గూడా ఇట్లానే జరుగుతున్నదని ఆయన అన్నారు అదేగాక ఈ రేట్ల హెచ్చింపువల్ల దూర ప్రయాణీకులకు బాధ కల్గదని అన్నారు.

కొత్త బస్సు డిపోలు

రాజధానిలో మరో మూడు కొత్త బస్సు డిపోలను కట్టాలన్న ఆలోచన మతమాసి పెట్టుకున్నట్లు గూడా వైస్ అడ్మిరల్ కటారీ ఈ సందర్భంలో వెల్లడిచేశారు కోఠి గూడాలో ఒకటి, నాంపల్లి లో ఒకటి, నవత్ నగర్‌లో ఒకటి, మొత్తం మూడు డిపోలు నిర్మాణం అవుతాయని, మరమ్మత్తులకు డూప్లీకేట్లు బస్సులను వెయ్యడానికి ఇవి ఉపయోగపడగలవని చెప్పారు.

కిక్కిరిదాబాదు రైలుస్టేషన్ ఆవరణలో పెద్ద బస్సు "షెల్టర్" ను నిర్మించడానికి గూడా ప్రయత్నం జరుగుతున్నట్లు పేర్కొన్నారు

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మరుపులకు
బి-టెక్స్ బొంబాయి

పూర్తిగా కడిగివేయునది!
క్వింక్
లాస్టబుల్ రాయల్ బ్లు
ఇది ఒక్కటే పార్కర్ X గల పిల్లా మీద ప్రాయయిందగా మీ పేనాకు ఉత్తరవరకుమ
వారసేలంలో కలుపుకోవచ్చు.
పార్కర్ కంపెనీ లిమిటెడ్
ముద్రణ 32
ఇతర క్రమంలో పిక్కిలగా లోపలకి కొనండి కల్పించి
పార్కర్ పెన్ కంపెనీ వస్తుంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ప్రాజెక్టు డిపార్టుమెంటు
శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం
టెండరు నోటీసు

1 ఈ దిగువ ఉదహరించిన పనికిగాను సీలు చేసిన టెండర్లు శ్రీశైలం ప్రాజెక్టు వర్కిల్ మానేరింటెండింగు ఇంజనీరువారిచే శ్రీశైలంలో వారి ఆఫీసువందు 27-7-63 సాయంత్రము వాల్లు గంటలవరకు తీసుకొనబడును.

వరుస నెం	పని పేరు	ప్రథమ ధరావతు	అదనపు ధరావతు	కాలపరిమితి
1	మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ నుంచి శ్రీశైలం ప్రాజెక్టు కాలికి సిమ్మెంటు రూపాలు వేయుట	రూ 5,000/- (అయిదు వేల రూపాయలు)	—	

2 టెండరు ఫారములు సేల్సు టాక్సుతో మరో ఒక్కొక్క సెట్టుకు రు. 3-00 (మూడు రూపాయలు అరు పయా పైసలు) చెల్లించి మానేరింటెండింగు ఇంజనీరు వారికి ఆఫీసుమందు 12-7-63 తదుపరి ఆఫీసు పని కాలములో పొందవచ్చును.

3 టెండరు ఫారములకు దరఖాస్తులు తేది 18-7-63 లోపుగా పంపవలయును

4 టెండరు ఫారములు ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జనరల్ డివిజన్ శ్రీశైలం వారి పేరిట P W III Other remittances భాగాక్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి జ్యూరిస్ డిక్షన్‌లో వున్న ట్రెజరీలో గాని, పబ్లిక్ ట్రెజరీలో గాని, చెల్లించి పదరు పలావా టెండరు ఫారములకొరకు దరఖాస్తులతో పంపవలయును

5 కంట్రాక్టు ఫారము :- K2 (సం) వి సూర్యనారాయణ
మానేరింటెండింగ్ ఇంజనీరు.

RONUK
CENTRELESS AUTOMATIC
POLISHING-BUFFING MACHINE



RONUK INDUSTRIES LTD.
11 ఎ, ఓల్డ్ పోస్టేజ్, బొంబాయి-18
తంతి RONUKIND ఫోన్: 63550

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి పి., మెగ్నీసియా మాగ్మా యూ ఎస్ పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది వ్యాపార పరంగా కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు వినియోగిస్తుంది.

కాని, వారుకిదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము పట్ల ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువాళ్ళ విశ్వాసతీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ విస్తుంది. అందువలనే లెక్కకు మిక్కుటమైనవాడుకదార్లు ప్రతిరోజు Mandhi మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ప్రమాణంగా తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిపెట్టెపై దాని నాణ్యత కొరకు పరీక్షించబడి, స్వచ్ఛతలోను, పరిశుభ్రతలోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర Mandhi ఫార్మాస్యూటికల్ వస్తువులలోని ఔషధ క్షేత్రంలో ఏళ్ళ ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని వెంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్
రిజిస్టర్డ్ ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్‌బజారు, కలకత్తా-1

ఆంధ్రప్రదేశ్ హెచ్ ఆర్. & సి ఇ (పరిపాలన) శాఖ
కమీషనరువారి కార్యాలయము, హైదరాబాద్
నోటీసు దరఖాస్తు నెం. MA 32/63-C 3 తేది 17-6-63

మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టము, అక్టు 19 ఆఫ్ 1951 లోని 29(1) నిబంధనల ప్రకారము నోటీసు.

నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, ఇందుకూరిపేట గ్రామము నందలి శ్రీ లక్ష్మీ నారసింహస్వామి దేవస్థానము మరియు శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానములు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సదరుదేవస్థానములకు చెందిన యీ క్రింద వివరించబడిన సదరు ఇందుకూరుపేట గ్రామములోని 3-91 ట్లు మెరకభూములున్ను 1-20 ట్లు వల్ల భూములున్ను ఇందుకూరు పంచాయితీ సమితికి అంతరంగిక సంప్రదింపులద్వారా వల్లము యిచ్చి ఒకటికి రు 5000 వంతున మెరక యకరా ఒకటికి రు 3000/-వంతునగాని లేక జిల్లా కలెక్టరు నిర్ణయించే రేటు వంతునగాని యేది అధికమైనదో ఆ ప్రకారము విక్రయించుటకు ఉత్తర్వులు కోరుచూ దరఖాస్తు చేయువారు గావ యీ విషయములో ఆసక్తి గలవారు తమ సలహాలు మరియు అక్షేపణలు వ్రాతపూర్వముగా 25-7-63 తేదీనగాని లేక అంతకుముందుగాగాని సైన్యాధికారి కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను

షెడ్యూలు

(ఎ) చేయదలచిన వ్యవహారముయొక్క తరహా నిబంధనలోని 29(1) సెక్షన్ ప్రకారము ఇందుకూరుపేట పంచాయితీసమితికి అంతరంగిక సంప్రదింపులద్వారా యు 5-11ట్లు, విక్రయించుట

(బి) సైన్య వ్యవహారమునకు చెందిన భూమియొక్క సరియైన వివరములు, అనగా సర్వే నెంబర్లు, విస్తీర్ణము వగైరాలున్ను, మునిసిపాలిటీలు మరియు మద్రాసు సిటీ హద్దులలో వున్నయెడలగాని, ఇతర గ్రామములోనున్నగాని వార్డు నెంబరు, ఇంటినెంబరు వగైరా వివరాలు-

గ్రామము	ఎస్ నెం	వల్లం/మెరక	విస్తీర్ణం ఎకరాలు
ఇందుకూరుపేట	184-ఎ	వల్లం	0-60
"	"	మెరక	0-64
"	185	వల్లం	0-60
"	"	మెరక	0-12
"	182/2	"	3-15

(సి) సైన్యవ్యవహారము విక్రయమునకై సహకారగ సుమారు మొత్తం రు 16 000 కమీషనరు.

దక్షిణ రైల్వే, గుంతకల్లు డివిజన్
టెండరు నోటీసు నెం 83

ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) బ్రాంచి, దక్షిణ రైల్వే, గుంతకల్లువారిచే వేరువేరుగా సీలువేసిన టెండర్లు 8-7-63 తేదీ పగలు 4 గంటలవరకు దాఖలుచేయ కోరబడుచున్నవి

వరుస నెం.	పని వివరము	పని మనూరు విలువ	ఎర్నెస్టు పైసా	టెండరు ఫారము ఖరీదు
		రు.	రు.	రు
1	రేణిగుంట-గూడూరు సెక్షనులో వెండోడు మరియు వెంకటగిరి స్టేషనుల మధ్య మైలు 10/16 మొదలు 20/16 వరకు 1¼" పైన రాతికంకర వస్తుయిచేయుట	64,100	1603	10
2	రేణిగుంట-గూడూరు సెక్షనులో, విడిగల్లు మరియు అక్కుర్తి స్టేషనుల మధ్య మైలు 20/16 మొదలు 30/16 వరకు 1¼" పైన రాతికంకర వస్తుయిచేయుట	64 100	1603	10

టెండరు ఫారము ఖరీదు డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి చెల్లించుటకు ఆఖరు తేదీ, కాలము 6-7-63 ఉ 11 గంటలు
డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్), దక్షిణ రైల్వే, గుంతకల్లువారిచేత టెండరుఫారము జారీచేయుటకు ఆఖరుతేదీ, కాలము 6-7-63 మ 12 గంటలు
డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి ఎర్నెస్టు పైసా డిపాజిటుచేయుటకు ఆఖరు తేది, కాలము 6-7-63 సా 3 గంటలు
మొదట్లు తెరుచు తేది 8-7-63 సా 4-05 గం

ఇతర వివరములు మరియు టెండరు ఫారములు (ఇతరులకు మార్చకూడదు) కావలసినవారు డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు లేక దక్షిణ రైల్వేలోని యే స్టేషనుమాస్టరునకుగాని టెండరు ఫారము ఖరీదు చెల్లించి పొందిన రశీదుమ దాఖలువరచి డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) బ్రాంచి) గుంతకల్లు వారినుండి పొందవచ్చును

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ శుద్ధ షష్ఠి

1963 సం॥ జూన్ 27 గురువారం
గు॥ షష్ఠి వ 11-33; పూర్వభద్ర ఉ॥ పా 5-56, వర్జ్యం రా 1-27 ల 3-12 కు
శు॥ సప్తమి జూన్ 28 శుక్రవారం
శు॥ సప్తమి వ 12 59; ఉ॥ శ॥ పా 7-47, వర్జ్యం తె 5-7 ల

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరులించిన
పొరవర యత్రియము. తన మనంబునకు దా
పొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్
(మోహారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ
శుద్ధ షష్ఠి
గురువారం

బొకారో

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో అమెరికా వైఖరి ఏమిటో అర్థం కాకుండా అయోమయంగా తయారైంది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అంతటివారే అమెరికాధోరణి నిరాశాజనకంగా ఉందని వ్యాఖ్యానించారంటే ఇక జనసామాన్యంలో ఎరతటి చికాకు నిరసన ఏర్పడుతుందో తేలికగా ఊహించవచ్చు. బొకారో ప్రాజెక్టు వ్యవహారం ఇప్పటికి మూడేండ్లకు పైగా నలుగుతోంది. దీన్ని దివరకే మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు అనుకున్నట్లు అంతా సవ్యంగా జరిగి, అమెరికా సహాయం అంది ఉన్నట్లయితే 1961 లోనే పని ప్రారంభం కావలసింది. అమెరికన్ ఉక్కు ప్రవీణుల బృందం దర్యాప్తువల్ల ఈ ఆలస్యమెందనుకున్నప్పటికీ బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం సాధ్యమని ఆ బృందం నివేదిక ఇచ్చినతర్వాతకూడా ఒక నిర్ణయానికిరాక మళ్లీ ఈ ఫ్యాక్టరీకి ముడిసరుకు సప్లయిగురించి ఇంకోక ప్రవీణుల బృందాన్ని పంపాలని అమెరికాప్రభుత్వం నిశ్చయించడం ఆశ్చర్యంగా ఉంది. ఈ ఫ్యాక్టరీకి కావలసిన ముడిసరుకు సప్లయివిషయంలో వెనుకటి ప్రవీణులబృందంభారత ప్రభుత్వ అభిప్రాయాన్ని ఆమోదించే ఉంది. ఇప్పుడు ఈ రెండవ బృందం వచ్చి ఏం చేస్తుందో తెలియదు - ఈ రెండవ దర్యాప్తుకోసమని మరో రెండు మూడేళ్ళు కాలయాపన జరిగి ప్రాజెక్టు నిర్మాణారంభం కానుకి బడటంతప్ప కొత్తగా సాధించేదేమీ ఉండదు.

భారత అభివృద్ధికి బొకారో ఉక్కుఫ్యాక్టరీ చాలా ముఖ్యమనేగాక, దానిని వెంటనే ప్రారంభించడం అత్యవసరమని సర్వేసర్వత్రా అంగీకరించిన విషయం. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో మొదట్లో తనంతతానుగా అనాసక్తిచూపింది అమెరికాయే. భిలాయ్‌లో రష్యా, రూర్కెలాలో పశ్చిమజర్మనీ, దుర్గాపూర్‌లో బ్రిటన్ ఉక్కు ఫ్యాక్టరీలుకట్టి కీర్తి సంపాదించడం చేత, తాముకూడా వాటన్నింటి కంటేగొప్ప ఉక్కుఫ్యాక్టరీని కట్టి ఇవ్వాలని తద్వారా పేరు ప్రతిష్టలు పొందాలని ఉవ్విళ్లూరింది. ఇదంతా చూచి బొకారో ఉక్కు ఫ్యాక్టరీ అమెరికా సహాయంతో ఏర్పడటం భాగ్యమని భారత ప్రజలు, ప్రభుత్వము ప్రోత్సహించారు. కాని ప్రాజెక్టు దర్యాప్తు ప్రారంభమైనది మొదలు నేటివరకూ జరిగిన జరుగుతున్న తతంగం చాలా నిరుత్సాహకరంగా ఉంది - మొదట్లో ఈ ప్రాజెక్టు ప్రైవేటురంగంలో ఉండాలని పట్టుబట్టారు. తరువాత, ఫ్యాక్టరీ నిర్వహణ యావత్తు పూర్తిగా అమెరికన్ల చేతుల్లోనే ఉండాలని, కొంతకాలమైన తరువాతనే భారతప్రభుత్వానికి అప్పగిస్తామని పేచీపెట్టారు. ఇప్పుడు ఈఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన డబ్బును తృతీయ ప్రణాళిక కార్యక్రమాల కిచ్చే సహాయంలోంచి ఇస్తామే గాని విడిగా ఇవ్వబోమని అంటున్నారు.

బొకారో ప్రాజెక్టుకు సహాయపడే విషయంలో కెనడా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, మాట తప్పబోదని డీన్ రస్క్ వంటి ఉన్నతాధికారులు హామీ ఇస్తున్నా వాషింగ్టన్ వెళ్ళి వచ్చిన టి టి కె ప్రభృతుల మాటలనుబట్టి అమెరికా చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేకపోయినా, అనవసర ఆలస్యానికి దారితీసే ఇలాంటి పనులవల్ల చికాకు కలిగిస్తున్నామని వారు గ్రహించడం మంచింది. అమెరికాలో ఏచిన్న పనికావాలన్నా అధ్యక్షుడు స్వతంత్రించి చేసే అవకాశం అంతగా లేదు. ప్రతిదీ కాంగ్రెస్‌కు పంపాలి. అక్కడ లక్షకమిటీలు ఒడిగట్టాలి. అప్పుడుగాని ఒక నిర్ణయం జరగదు. క్లే కమిటీ నివేదికను అవకాశంగా తీసుకుని, బొకారో ఎలాగైనా సానుకూలం కాకుండా చేయాలని కాంగ్రెస్‌లో కొన్నివర్గాలు విశ్వప్రయత్నం చేస్తున్నాయి. ఈ దుష్ప్రయత్నాలన్నీ నిరోధించి కాంగ్రెస్ ఆమోదంపొందడానికి ఎలాగూ వ్యవధి పడుతుంది. అటువంటప్పుడు ఈలోపున కెనడీ ప్రభుత్వం తమకు తామై లేనిపోని జాగు ఎందుకు చేయాలనేదే ప్రశ్న.

అమెరికా సంకల్పించిన పరిమాణంలో చూచినా బొకారో సామాన్యమైన ప్రాజెక్టుకాదు. దీనికి 150 కోట్ల డాలర్లు (దాదాపు రు 800కోట్లు) ఖర్చవుతుందని అంచనా. మొదటి దశకే 83 కోట్లు డాలర్లు కావలసి ఉంటుంది. మొత్తం మూడు దశలు పూరి అవడానికి సుమారు 15 ఏళ్లు పట్టవచ్చు. నాలుగుమిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తిచేసే ఇంత భారీ ప్రాజెక్టును ఎంత ఆలస్యంచేసే అంతగా భారత అభివృద్ధి కుంటుపడి పోతుంది. స్వాతంత్ర్య రక్షణకు వీలుగా శీఘ్ర ఆర్థిక పారిశ్రామిక అభ్యున్నతి సాధనలో భారత దేశానికి కాలం చాలా అమూల్యమైనదని వేరే చెప్పనక్కరలేదు.

మరోవిషయం కూడా అమెరికా గుర్తించాలి. బొకారో ప్రాజెక్టుకు అవసరమైన డబ్బును తృతీయప్రణాళిక కార్యక్రమాల కిచ్చే సహాయంనుండే ఇచ్చేట్లయితే, విద్యుచ్ఛక్తి రవాణా పథకాలేగాక, ఇంకా అవసరమైన అనేక ప్రాజెక్టులు దెబ్బతినిపోతాయి. పరిశ్రమలకు దిగుమతి కావలసిన ముడిపదార్థాలు కూడా కరవవుతాయి. బొకారో ఎంతఅవసరమో ఇవి కూడా అంత అవసరం.

మత్స్యనౌకమునక: 27 గురి మరణం

కొపెన్ హెగెన్, జూన్ 25 వ శ్రీమ గ్రీన్‌ల్యాండ్‌కు దూరంగా నమ్ముదంలో ఇక్కడ లు పట్టే ఆర్మన్ నౌక "ముంచెన్" మునిగిపోగా మొత్తం 42 మంది నావికులలో 27 గురు నశించిపోయారు. 13 శవాలు దొరకాయి. 11 గురు ఒడ్డుచేరక వసపోయారు. ముగ్గురు కనుపించడంలేదు.

జీవనప్రమాణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య ప్రకటన: ఇళ్లలో కొత్తపరిశ్రమలుస్థాపించాలనిఉద్బోధ

బందరు, జూన్ 26 చిన్న పరిశ్రమలను అభివృద్ధిపరచి, తద్వారా సామాన్యతరగతి ప్రజల జీవన ప్రమాణము పెంచాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య చెప్పారు.

మొన్ని ఇక్కడ రంగాస్థేషనరీ ఉత్పత్తి డాడుల పనిన లో "కార్లాకంటు వి వన్ ఫీడ్ స్వీట్ మెడిసిన్"కు పారితోషికోత్సవం చేస్తూ ఆ సంస్థ అధినేత శ్రీ వడ్డి రంగారావు కార్యదీక్షను మంత్రి ప్రశంసించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు "పంజాబు రాష్ట్రంలో ప్రతిఇంటా ఒక పరిశ్రమ పెట్టడింది. అక్కడ వచ్చే ఆదాయం మరేరాష్ట్రంలోనూ రావడంలేదు. కృష్ణాజిల్లాకు కేంద్ర మైనప్పటికీ బందరులో పరిశ్రమల విషయంలో ఏ అభివృద్ధి లేదు.

గ్రామాలలో కూడా పారిశ్రామికవాడలు నెలకొల్పాలన్న నిర్ణయము దేశంలో విప్లవాత్మకమైన పరిస్థితిని, ఆశిస్తోంది. పరిస్థితులు ఎలావున్నా మూడవ ప్రణాళికలో దేశం మొత్తముమీద రు 305 కోట్లు ఖర్చుకు ఇవ్వనేయడము జరుగుతుంది.

ఇప్పుడు అనేకమంది పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకురావడం ఎంతో ఉత్సాహం కల్గిస్తున్నది. విద్యుచ్ఛక్తి, బొర్డ్ వారు విద్యుచ్ఛక్తిరేట్లు తగ్గిస్తారని ఆశ లేదు అయినా కొంతవరకు పెద్దపరిశ్రమల కొరకు కూడా కృషి జరుగుతున్నది. ఆయాప్రాంతాల పారిశ్రామికవాడలలో లేని కొత్తపరిశ్రమను తన తమ ఇండ లో స్థాపించేందుకు ముందుకు వస్తే, అట్టివారికి ప్రభుత్వం సహాయం చేస్తుంది"

ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు అధ్యక్షత వహించారు. యంత్రాన్ని మనేయులని చూపిన శ్రీ రజాకు మాతనవస్త్రాలు సమర్పించి, గౌరవించారు.

నెహ్రూ నాయకత్వంపై అవిశ్వాస తీర్మానం

బలపర్చుటకు జనసంఘ్ నిర్ణయము

గుంటూరు జూన్ 25 వచ్చే లోక్‌సభ సమావేశంలో శ్రీ నెహ్రూ నాయకత్వంపై ప్రవేశపెట్టబడే విశ్వాసరాహిత్య తీర్మానానికి అవసరమయిన కనీసబలం లభిస్తే, ఇతర పార్టీలతో సంప్రతించి అట్టి తీర్మానాన్ని బలపర్చుటకే భారతీయ జనసంఘ్ నిర్ణయించిందని అని జనసంఘ్ కార్యదర్శి శ్రీ జగన్నాథ జోషి మొన్న యిక్కడ పత్రికా విలేకరులు గోష్ఠిలో తెలియజేశారు.

మన దేశ విక్లిష్టస్థితి విదేశాలకు సరిగా తెల్పగల వ్యక్తి ఒక్క రాధాకృష్ణన్ మాత్రమేనని, రాష్ట్రపతిగా వారి విదేశ పరటన బ్రిటన్, అమెరికాలకూ భారతదేశానికి మధ్య సన్నిహితత్వము ఆదరము పెంపొందిన్నదని శ్రీ జోషి అన్నారు.

కాశ్మీరు సమస్య

కాశ్మీరు సమస్యపై విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన యింకా యిలా అన్నారు: చైనా—పాకిస్తాన్ పడంబడకకు బ్రిటన్, అమెరికాలు ప్రాముఖ్యం ఇవ్వటం లేదు. పాకిస్తాన్ తమ వర్గంలో వున్నదిగా జబట్టి భారత—పాకిస్తాన్‌ల మధ్య సంప్రతింపులు రుగాలని, కాశ్మీరు సమస్య పాలనపరంగా పరిష్కారమవాలని ఆదేశాలు కోరటం సహజమే కాని ఈ పరిస్థితులలో భారత పరిపాలకులు ఇన్నిదఫాలుగా పాకిస్తాన్‌తో సంప్రదింపులు పాల్గొనటమువల్ల ప్రయోజనం లేకపోగా విదేశాలలో కాశ్మీరు సమస్యను గూర్చి ఏదో వివాదం వున్నదనే అపోహలకు అవకాశం యిచ్చి, ఈ సమస్యకు తిరిగి జీవం పోయటమే అయింది. పాక్ ఆక్రమిత భాగాన్ని భారత్ తిరిగి పొందిమక్కోటమే ఇక పరిష్కారం కావలసిన సమస్య రాజ్యాంగములోని 370 వ క్లాజును తీసివేసి, ఇతర రాష్ట్రాలవలెనే కాశ్మీరును కూడా భారతదేశములోని భాగంగా పరిగణించడమే కాశ్మీరు సమస్యా పరిష్కారానికి మార్గము.

యెమెన్‌లో బ్రిటన్‌ల నిర్బంధం

విడుదలకు అమెరికా రాయబారి ప్రయత్నం

లండన్ జూన్ 26 గత వారంలో యెమెన్ కొండజాతిజనం బ్రిటిష్ సైన్యం శాలూకు 18 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు వారి విడుదలను గురించి యెమెన్‌లోని అమెరికా రాయబారి అక్కడి అధికారులతో చర్చిస్తున్నారు

బ్రిటన్‌కు యెమెన్‌లో రాయబారి సంబంధాలు లేవు అందుచేత అమెరికాను వారి విడుదలకు ప్రయత్నించవలసిందని కోరింది. ఎడెన్‌లోవున్న బ్రిటిష్ సైన్యం తాబాకు తమ సభ్యులు యెమెన్‌లో ప్రవేశించదు వల్ల నిర్బంధంలోకి తీసుకోబడినారు

తూర్పు కటాంగారాష్ట్రం ఏర్పాటుకు శాసనం

లియోపోల్డ్‌విల్లి, జూన్ 25 : నేడు కాంగో పార్లమెంటు తూర్పుకటాంగా రాష్ట్రాన్ని ఏర్పరచటానికి ఆమోదించటంతో శ్రీ మోంబే దక్షిణ కటాంగా అధ్యక్షుని హోదాను కోల్పోనవసి వచ్చింది

శ్రీ మోంబే ప్రస్తుతం పారిస్‌లో ఉన్నారు ఈ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే శాసనాన్ని నేడు సెనేటు నికగ్రీవంగా ఆమోదించింది దీనిని ఇంతముందు శాసనసభ్యులు మందరి ఆమోదించి యున్నది ఇంక దీనిపై కాంగో అధ్యక్షుడు శ్రీ కసవుబూ ఆమోదముద్ర వేయవలసి ఉన్నది వారు విప్పుదేపాంగా దీనిపై ఆమోదముద్ర వేస్తారని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు

పాత కటాంగా ప్రాంతంలో ఇది మూడవ రాష్ట్రం

నేటి శాసనం 1935 లోని శాసనాన్ని సవరిస్తున్నది.

కొత్త రాష్ట్రం ఏర్పాటుతో ఎలిజబెత్‌విల్లి శాసనసభ కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోనుంటుంది భవిష్యత్తులో ఈ శాసనసభలో తూర్పు కటాంగా రాష్ట్రంయొక్క నియోజకవర్గాల నుండి ఎన్నికైన ప్రతినిధులు మాత్రమే ఉంటారని దౌత్యపరిశీలకులు తెల్పుతున్నారు

సహకార యూనియన్ రజతోత్సవం

మాజీఅధ్యక్షులకు విరుద ప్రదానం

హైదరాబాద్ జూన్ 25 : 38 వందల రాలుమంది సహకారవుద్యమముక్కకు పేవ చేస్తున్న హైదరాబాద్ సెంటల్‌కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ రజతోత్సవము గత ఆదివారము జరిగింది. జాతీయ సహకారయూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారి అధ్యక్షతనహించారు

జాతీయ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ వాదారి ప్రభాకర్ యం పి పుష్పగుచ్ఛము ప్రారంభించి యూనియన్‌చేసిన సేవను అభినందించారు

సహకారసంస్థల రిజిస్ట్రారు శ్రీ యం పి. కరియ కూడా మాట్లాడి తమ శుభాకాంక్షలు తెలిపారు'

ఈ సందర్భమున యూనియన్ చరిత్రను చిత్రమువేసే ప్రత్యేకవచనిక వొకదాని ప్రచురించారు

యూనియన్ మాజీ అధ్యక్షులు ప్రయుక్తులు నవాబ్ బషత్ జాబ్ బహదూర్, యం కరిసింగరావు మాధవరావు అన్వారి, దేవిసింగ్ చౌహాన్, కొండాలక్ష్మణ బాపూజీకి 'సహకారరత్న' బిరుదము, ఉపాధ్యక్షులు రాజాబహదూర్ అర్ముద అయ్యంగార్, అప్పిశ్రీ అతిథిగా, కె అచ్చుతరెడ్డి, కోదాటి నారాయణరావు, జి వెంకటస్వామికి 'సహకార భగీరథుడు' బిరుదము ఇచ్చారు

శ్రీ కాశీనాథరావు ముఖ్ సాల్కర్ వందన సమర్పణచేశారు

హనుమంతువాక పాల శుద్ధి కర్మాగారం

యంత్రాలు రాక 2 ఏళ్లుగా నిర్మాణం

జాప్యం: పరిహారానికి డేనిష్‌సంస్థపై చర్య

(స్వకీయ విశేషం)

విశాఖపట్నం, జూన్ 26 ఇంతవరకూ డేనిష్ సంస్థ ముఖ్యమైన యంత్రాల విడిభాగాలను సప్లయి చేయనందున హనుమంత వాకపాల శుద్ధి కర్మాగారం పనిచేయటం ప్రారంభించడము గత రెండేండ్లుగా ఆగిపోయింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తీవ్రనష్టము వాటిల్లినదని భావించబడుతున్నది.

ఇష్ట పరిహారానికై డేనిష్ సంస్థ "లార్సన్ టూబ్రో అండ్ కంపెనీ" పై పట్ట బద్ధమైన చర్య తీసుకోవలసిందిగా రాష్ట్ర పశుసంపాయమంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి ఇందుకు సంబంధించిన అధికారులను ఆదేశించారు. మంత్రిగారు మొన్న హనుమంతవాక పాడి పరిశ్రమకేంద్రాన్ని సందర్శించారు

ఈ పాలబుద్ధి కర్మాగారం హనుమంతవాక పాడిపరిశ్రమ, అటోటం పోషక కేంద్రాలకు సంబంధించినది, ఇలాంటి వాటిలో ఇది రెండవది. ముఖ్యమైన భాగాలు సప్లై కావడంవల్ల ఇంతవరకు అందిన యంత్రాలన్నీ నిష్ప్రయోజనంగా మూలపడివున్నాయి. కర్మాగార యంత్రాల ఖరీదుగాక కర్మాగార నిర్మాణానికు రే (యిని (వ్యయం) రు 40 వేల దాకా అవుతాయని, భవనాల నిర్మాణానికు రు 2½ లక్షల ఖర్చుఅయి దని, కర్మాగారం యంత్రాల ఖరీదు రు 3 లక్షలని చెప్పబడుతున్నది

ఇటీవల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఈ కర్మాగారం వ్యవహారాలను పరిశీలించి, పిదోర్టీగా పెద్ద పొరపాటు జరిగిందని కనుగొన్నది.

పాడి పరిశ్రమ కేంద్రము సందర్శన సందర్భములో మంత్రివెంట వ్యవసాయ కార్యదర్శి శ్రీ కిషగిరిరావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి వి విశ్వనాథ రెడ్డి వెటర్నరీ సర్జెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దేవాము వున్నారు

యంత్రాలు సప్లయిచేసే కర్మాగారాన్ని నిర్మించి యిచ్చేందుకు డేనిష్‌వాళ్ళు ఒప్పందం కుదుర్చుకుని వున్నది

మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి మొన్న సాయంత్రం మనగదిగ్రామం వెళ్ళి, అక్కడ జెర్సీ ఆవుల పెంపకక్షేత్రం అమలును పరిశీలించారు ఆవులు, బర్రెలు మంచి యంత్రాలు వాడంటనే పాలు పితికడము కూడా మంత్రిగారు చూచారు ఈ విషయములో హనుమంతవాక పాడిపరిశ్రమ కేంద్రము దేశములో కెల్లా ప్రథమమైనదనీ, విశిష్ట కేంద్రమని పశుసంరక్షణ శాఖవారు తెల్పారు

శ్రీ దండు పెంటయ్య మృతి

హైదరాబాద్, జూన్ 26 ఆంధ్రవాణిజ్య మండలి ఉపాధ్యక్షుడు, పీపుల్స్ ఫ్రెండ్ సంపాదకుడు, శ్రీ దండు పెంటయ్య 62వ ఏట పోవడము తన పోయారు అనేకమంత్రులకు యజమానులుగా శ్రీ దండు పెంటయ్య ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ వ్యాపారస్థులుగావుంటున్నారు కీర్తిశేషునివట్ల గౌరవమావకముగా నిన్న వాణిజ్య మండలి కార్యాలయాన్ని మూసివేశారు.

శమశేంద్రాని సందర్శించారు

ప్రభుత్వంపై కుట్ర పన్నినసల్లురి అరెస్టు

అల్జీరియా ప్రధాని వెల్లడి

అల్జీర్స్, జూన్ 25 : ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కుట్రపన్నిన నేరానికి నల్లురు అరెస్టుచేయబడినట్టు అల్జీరియా ప్రధాని శ్రీ అహ్మద్ బెన్‌బెల్లా నేడు జాతీయ శాసనసభలో వెల్లడిచేశారు

తాత్కాలిక అల్జీరియా ప్రభుత్వం మాజీ ఉపాధ్యక్షుడు, శ్రీ ఎం సహ్నాడీ బిడియన్ అరెస్టుచేయబడిన వార్తపై ప్రభుత్వం ప్రకటనచేయాలని ఒక సభ్యుడు కోరగా ధాని మీదట ప్రధాని ఈ విషయాన్ని వెల్లడిచేశారు

శ్రీ సహ్నాడ్ శనివారంనాడు అదృశ్యమయ్యారు వారి అరెస్టుచేయ బడినట్టు అప్పటిమండి వుకార్లు ప్రచారమౌతున్నాయి.

ఇందులో దాచవలసిన విషయమేమీ లేదు ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కుట్ర జరిగిందని నల్లురు అరెస్టుకావింపబడ్డారని వారిని మంచిగాట ఉంచారని శ్రీ బెన్ బెల్లా చెప్పారు

అరెస్టుచేయబడినవ్యక్తులమీద శ్రీసహ్నాడ్ నిరాహారదీక్ష సాగిస్తున్నారని నేడు వారి సతి వెల్లడిచేశారు వారు అరెస్టయిన వార్త అధికారికంగా ధృవపడలేదు వారు, మరికొందరు అరెస్టయ్యారని ఈ విషయాన్ని ఒకటి లేక రెండురోజులు రహస్యంగా ఉంచవలసి యున్నదని ప్రధాని కార్యాలయంలో సమాచార సంబంధకుడు వెల్లడిచేశారు పోలిటిస్టు నిన్నటి పార్టీని నెలకొల్పటానికి ప్రయత్నిస్తూ శ్రీ మహ్మద్ దేశద్రోహులకు పాలిరమైన కార్యకలాపాలను సాగించడమే వారిపై వేరొక నేరం కావించబడిందని ఈ వర్గాలు తెల్పారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చర్యకు నిరసన

భోపాల్, జూన్ 25 రాష్ట్రమంత్రివర్గంలోకి క్రొత్తగా 8 మంది ఉరుకుమని తీసుకోవడం, మంత్రులశాఖలు పునర్విభజనవల్ల మరో 12 మంది శాసనసభ కాంగ్రెసు సభ్యులు తమ అసమ్మతిని ముఖ్యమంత్రి శ్రీ మండ్లోయికి తెలిపారు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం కన్వీనరు రామేశ్వర్‌పటేల్ తోల్లాపా తమ ప్రతిక్రియారు ఆదిష్టానవర్గం ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు పరిశీలించాలని కోరారు ముఖ్యమంత్రి పరిస్థితి సరిపోమ పొందలేదనిపించ్కొన్నారు తుమ్‌వాల్ వేదరాం అనే ఇద్దరు విడిగా చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రిచర్య మూకాశత్వాన్ని ప్రత్యక్షమైనదని తెలిపారు. తో త్వాము సమర్థించారు

ఎగుమతులు పెరిగితేనే దేశాభివృద్ధి సాధ్యం

మనూభాయ్ వివరణ

కలకత్తా, జూన్ 25 దేశంలో తలపెట్టిన భారీఅభివృద్ధి పథకాలకు ఎగుమతుల ద్వారా మాత్రమే పెట్టుబడిని సమకూర్చుకొనగలమని వాణిజ్య వ్యాపారమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిచట వెల్లడిచేశారు

పరికుల వారిగా ఎగుమతి కార్యక్రమాలు క్రమంగా అమలుజరిగేట్లు చూడటం ఎగుమతి నిర్వహణ సంఘాల ప్రధాన కర్తవ్యమని వారు వ్యాపారుల సమక్షంలో మాటాడుతూ వెల్లడిచేశారు ఎగుమతులకు అధిక ప్రాధాన్యత కుండా మరి ఎటువంటి కృషిజరిపినా అది భారతఆర్థికరంగానికి ప్రయోజనాన్ని చేకూర్చదని వారు తెల్పారు

విదేశీ మార్కెట్టులో భారత పరికులకు నానాటికీ గిరాకీ హెచ్చుతూవుండగా పరిశ్రమ విస్తరించడం అనవసరమని వారుచెప్పారు

ఇటీవల తాము జరిపిన విదేశీ పర్యటన గురించి వివరిస్తూ ఫిషిగాట్ వస్త్రం విషయంలో భారత్ వైఖరిని వివరించారు భారత్ ఈ వస్త్రంద్వారా ముగింపుకు తేవాలని కోరటంలేదని కాని కొత్త రాజాలు ఎక్కువగా పాల్గొనటానికి అవకాశమిస్తూ దీనిని సడలించవలసి వస్తుందని భారత్ కోరుతున్నదని వారు తెల్పారు

దేశంలో ఉత్పత్తి కావటువంటి ప్రతి వస్తువును పులను మాత్రమే భారత పరిశ్రమలు దిగుమతి చేసుకోవాలని వారు తెల్పారు

జాతీయ టెలెక్స్ సర్వీసుకు జగ్జీవన్‌రామ్ ప్రారంభోత్సవం

బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసుల సాన్నిహిత్యం

సికిందరాబాద్‌లో త్వరలో ఎక్స్‌ఛేంజి

మ్యాడిలీ, జూన్ 24 బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మదరాసు కేంద్రాల్లోని వందాదారులకు ఆటోమాటిక్ డయలింగ్ (ప్రత్యేకగల టెలిప్రింటర్ యంత్రాలద్వారా సంధించే జాతీయ టెలెక్స్ సర్వీసుకు రవాణా తంతి తపాలాశాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ యీ ఉదయం యిక్కడ ప్రారంభోత్సవం జరిపారు

శ్రీ జగ్‌జీవన్‌రామ్, పశ్చిమ బెంగాల్, మదరాస్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులమధ్య సందేశాలు మార్చిదితో యీ సర్వీసుకు ప్రారంభోత్సవం జరిగింది

మదరాస ప్రాంతాలమధ్య యీ వార్తా ప్రసారాలు జాతీయ స్థాయిలో పెంపొందించటానికి తోడ్పడతాయి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ సందేశంలో పేర్కొన్నారు

వ్యాపారస్థులు, వ్యక్తిగతవిషయాలు సందేశాలు క్రమంగా పంపుకోటానికి యీ టెలిప్రింటర్ సర్వీసు అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు

ఈ సదుపాయాలలో ఉపయోగించబడిన యంత్రపరిమాణాన్ని మన ఇంజనీర్లే " రూపొందించటం తమకెంతో ఆనందం కలిగించిందని మంత్రి వెల్పారు

ఈ ఆటోమాటిక్ డయలింగ్ వ్యవస్థద్వారా ఈ వాలుగు నగరాల్లోని సందాదారులు, టెలిఫోన్‌లోమాదిరి డయల్‌చేసి తాము కోరిన కేంద్రంలోగాని లేదా యితర కేంద్రాల్లోగాని కనెక్షన్ పొందవచ్చు

ప్రస్తుత ప్రణాళికాకాలంలో అంబాలా, అమృత్‌సర్ బెంగుళూర్, పాయం చిత్తూర్, కటక్, గౌహతి జంషెడ్‌పూర్, కమాండ్, నాగపూర్ పాట్నా, పూనా, రాజ్‌కోట సికిందరాబాద్, తిరువనంతపురం కేంద్రాల వద్ద టెలిప్రింటర్ ఎక్స్‌ఛేంజీలను ప్రారంభించటం జరుగుతుంది

నెహ్రూ సందేశం

మ్యాడిలీ జూన్ 29 జాతీయ టెలెక్స్ సర్వీసులో ఉపయోగించబడిన పరికరాలు భారత ఇంజనీర్లే రూపొందించి, తయారుచేసి, నెలకొల్పటం తమకెంతో హర్షదాయకమైన విషయమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ టెలెక్స్ సర్వీస్ ప్రారంభోత్సవందర్భంలో పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు

దేశం ప్రధానమైన యీ పాలుగు నగరాలను పరస్పరహితం చేసేందుకు భారత తంతి తపాలాశాఖ ఆయన అభినందించారు

మదరాసులో

మదరాసులో యీ సర్వీసుకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్, ప్రభుత్వ సచివాలయంవద్ద సర్కిలుచేయబడిన ప్రత్యేక ఉత్సవంలో ప్రారంభోత్సవం చేశారు

లేఖలు

చేనేతకు రంగుల దిగుమతి లైసెన్సులు

ఆర్య చేనేతవస్త్ర ఉత్పత్తి కమనరముగు రంగులు, రసాయనములు మనదే మువ పూర్తిగా ఉత్పత్తి చేసుకుబడ్డాడువ విదేశాలనుండి దిగుమతి చేసుకోబడుచున్నవి గత 5 6 సంవత్సరములనుండి కేంద్ర ప్రభుత్వము అమరిచున్న దిగుమతుల తగ్గింపువిధాన మువల రంగులు రసాయనముల దిగుమతులు పాలరకు తగ్గిపోయినవి దేముగో తయారగుచున్న రంగులు దేశావసరాలకు వనిపోవు కారణమువ రంగుల ధరలు పరిశక్తముగా పెరిగిపోయి ఎ

రంగులధరలు పెరుగుటవలన చేనేతవస్త్ర ఉత్పత్తి వ్యయము పెరిగి పరిశ్రమాభివృద్ధికి కలుగుచున్న ఇబ్బందులను ప్రభుత్వము చేనేత ఉత్పత్తిదారుల ఇబ్బందులను గురించి, సంఘములుగా ఏర్పడిన చేనేత ఎస్ సొసైటీ దారు వాడకందారులుపేరిట రంగులదిగుమతి లైసెన్సులను మంజూరు చేస్తూవున్నది కాని గతమందు తరచు వాడకందారులపేరిట ఇచ్చబడుచున్న రంగుల దిగుమతి లైసెన్సులను ప్రభుత్వము రద్దు పరచింది రంగులధరలు పెరిగివున్న సమయములో చేనేతవస్త్ర ఉత్పత్తిదారులకు రంగుల సరఫరా విధానములో చూపబడిన యీ కొద్దిపాటి సౌకర్యమును రద్దుపరచుట మిక్కిలి శోచనీయము.

రంగుల దిగుమతి లైసెన్సులు రద్దుపరిచిన కారణమువ చేనేతకుపనరమైన రంగుల ధరలు పెరిగినవి; తత్ఫలితంగా చేనేతపరిశ్రమాభివృద్ధికి అంతరాయము కలుగుచున్నది, చేనేత పరిశ్రమ దెబ్బతినుచున్న యిబ్బందులను ప్రభుత్వదృష్టి ఆనేకవ్యాసములు తీసుకొని పోబడినది దిగుమతి లైసెన్సు ను పునరుద్ధరించవలసిన అవసరమును గురించి ప్రభుత్వమునకు తెలుపుచున్నా నివేదించబడినది కాని కేంద్రప్రభుత్వమునే 1963-64 సంవత్సర ముకై ప్రకటి పబడిన దిగుమతి విధానములో చేనేత ఉత్పత్తిదారులకు రంగులకు దిగుమతి లైసెన్సుల మంజూరు చేయుట అనకాశము కలిగించకపోవుట విచారకరమైన విషయము కనుక రంగులధరలు పెరుగుటవలన చేనేత రిశ్రమాభివృద్ధికి ప్రస్తుతం కలుగుచున్న ఆవరోధములను మహారాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వమునకు తెలియజేసి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులకు రంగులకు దిగుమతి లైసెన్సులు మంజూరు చేయుటకు అవకాశమును కల్పించవలసినదిగా కోరుచున్నాను

శంగరేసు కేశవరావు, (సంయుక్త కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మాస్టరుపీడ్రు అసోసియేషను)

* * *

తిరుపతి యాత్రికులు

అరా, ఈ 19 వ తేదీ 'ఆంధ్రపత్రిక' లో 'తిరుపతిలో యాత్రికుల అవస్థ — ఒక అనుభవం' అన్న శీర్షిక వ్యాసం చదివి దిగ్భ్రాంతి చెందినాను వ్యక్తిగతమైన భావాలతో నే మియాన్నైనా పరిశీలించి, అంతా అవసరం అనడం సత్యంపదాయం కాబట్టి నేనుకూడా 6 వ తేదీన శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికు తిరుపతికి వెళ్ళి ప్రత్యక్షంగా చూచి అనుభవించిన విషయాలు వ

అంతర్జాతీయ తగాదాలు :

సమితి, బాండుంగ్ సూత్రాలప్రకారంపరిష్కారం

అయూబ్ ఖాన్ విశ్వాసం: ఒక్క భారత్‌తోనే సత్సంబంధాలు ఏర్పడలేదని విచారం

కరాచీ జూన్ 25

ఐక్యరాజ్యసమితి ప్రణాళికా సూత్రాల కనుగుణంగాను, బాండుంగ్ నిర్ణయాల ప్రకారమున్నూ, తగాదాలను పరిష్కరించుకోవడంద్వారా అంతర్జాతీయ విభేదాలు తొగించవచ్చుననీ, తుదకు పూర్తిగా తొలగించవచ్చుననీ తాము దృఢంగా విశ్వసిస్తున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షులు శ్రీ అయూబ్ ఖాన్ గత రాత్రి ఒకవిందులో చెప్పారు.

పాకిస్తాన్ ఇంతవరకు స్నేహపూర్వకమయిన శాంతియుత సంబంధాలు ఏర్పాటు చేసుకోలేక పోయిన దేశం భారత్ ఒక్కటేనని అయూబ్ ఖాన్ ఇండోనేషియా అధ్యక్షులు సుకర్నో గౌరవార్థం చేసిన ఈ విందులో వెల్లడించారు గొప్ప పొరుగురాజ్యమయిన చైనాతో సరిహద్దు సమస్యలు కుదురుకున్నామని, ఇటీవలే అఫ్ఘానిస్తాన్‌తో దౌత్యసంబంధాలు పునరుద్ధరించామని, ఎక్కడో ఒక్క భారతదేశంతో సత్సంబంధాలు ఏర్పడలేదని, అదేజరిగితే శాంతికాముక పాకిస్తానీలకు ఎంతయినా సంతృప్తి కలుగుతుందనీ అన్నారు

కాశ్మీరీ స్వయంనిర్ణయ హక్కు సాధనకు ఇండోనేషియా సహకరించగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు. వేరే మ ఇరియన్ ప్రజల విముక్తికి సుకర్నో చేసిన ప్రయత్నాలను పార్టీనూ ఇండోనేషియా, పాకిస్తాను, ఈ ప్రాంతంలో జరుపుచేయ బడి వున్న ప్రజలవిషయంలో కూడా ఇట్టి పరిష్కారమే సాధించడానికి సహాయపడగలన్న విశ్వాసం వెలిబుచ్చు అనియాలోచిగక ప్రపంచంలోనే శాంతికీ, స్థిరత్వానికీ, సంబంధించిన ఈ ముఖ్యమయిన తగాదా పరిష్కరించడానికి పాకిస్తాన్ ప్రజలు కృతనిశ్చయులై వున్నారని చెప్పారు.

గాల్‌బెయిత్ చవన్‌గోష్ఠి

సైనిక సహాయంపై వివరణ

న్యూఢిల్లీ, జూన్ 25 : అమెరికా రాయబారి ప్రొఫెసర్ జాన్ కెనెత్ గాల్‌బెయిత్, అమెరికా సైనిక సామగ్రి వస్తువులు బ్రహ్మదేశ అధినేత జనరల్ నెవిన్‌తో ముచటాలు సాగింపరు.

వచ్చే ఆర్థికసంవత్సరంలో భారత్‌కు అమెరికా సైనికసహాయం కార్యక్రమం న్యూఢిల్లీ స్వయం సిద్ధి అమెరికనుల భారతమంత్రికి సూచించినట్లు అమెరికా సమాచారకారి కథనం తెలుపుతున్నది.

భారత చైనాసరిహద్దులకాని రాడార్ నిదుపాయాలు, వార్తామార్గాల పొరుగుకు వృద్ధి పరచేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం, కలకత్తా విమానాశ్రయానికి సహాయపడడం, సరిహద్దులలో రహదార్లవృద్ధికి సహాయపడడం. అందుకు శిక్షణివ్వడం వంటి సహాయాన్ని అమెరికా సమకూర్చనుంది.

పరస్పర ప్రాంతాలలో పొరబడి భారతదళాలు మధ్యత్తు మ్రింగుకుంటిని, భారత ఎదాతిదళం చైనాసరిహద్దుల ఇతర అవసరాలు వెలువడ్డంగురించి భారత రక్షణ శాఖ, అమెరికా సైనిక ప్రతినిధివర్గం యింకాపర్యిన్నట్టు తెలుస్తున్నది

రష్యా అంతరిక్ష ప్రయోగాలు

వాషింగ్టన్, జూన్ 25 : రష్యా ఇదివరలో చేసిన నాలుగు విఫల అంతరిక్ష ప్రయోగాలలో గత అక్టోబరులో ప్రయోగింపబడి 24 ముక్కలుగా క్రిందపడిన వ్యోమనౌకకూడా ఉన్నదని నేడు అమెరికా వెల్లడి చేసింది ఈ ప్రయోగాలను గురించి రష్యా ప్రకటించలేదు,

ఈ వార్తను వాషింగ్టన్ ప్రకటించింది. 24 ముక్కలైన వ్యోమనౌక రష్యావ్యోమగ్రహచారులు ప్రయాణించి దిగేటి నాటి వెళ్లడవేయలేదు.

రష్యా వాడిన విఫలప్రయోగాల వివరాలు 1962, సెప్టెంబరు 12 : ఉపగ్రహ ప్రయోగింపబడింది 5 రోజులగా ఉపగ్రహ ప్రయోగింపబడింది 5 రోజులగా ఉపగ్రహం తాలూకు విడుదుక్కలు క్రిందపడ్డాయి

అక్టోబరు 24 వ్యోమనౌకను ప్రయోగించింది. ప్రయోగించిన కాస్సేపటికి అది 24 ముక్కలై ఒక్కటి తిరిగినట్టు కనిపించ్చ్చ్చ

పశ్చిమ మిత్రమండలి మధ్య ఐకమత్యం

కెనెడీ ఉద్బోధ: ఫ్రాన్సు విధానాలపై విమర్శ

ఫ్రాంక్‌ఫర్ట్, జూన్ 26: పాశ్చాత్య మిత్రమండలి మధ్య ఆర్థిక, సైనిక, రాజకీయ ఐకమత్యం, ఐక్యతలు అవసరం అని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నేడు ఇచ్చట ఉద్ఘాటించారు

ఒక్కడి పాల్‌పలార్సు అపెంట్రీ హాలులో మాట్లాడుతూ శ్రీ కెనెడీ ఇంకా ఇట్లా అన్నారు "అట్లాంటిక్ రాష్ట్రాల మైత్రి పీఠ, భాగస్వామ్యమీద ప్రపంచం భవిష్యత్తు ఆధారపడివుంది. ఐరోపా అంతా ఒక్కటిగ వుంటేనే, ఈ మైత్రి చెడకుండా, చిక్కి పోకుండా వుంటుంది అట్లా వున్నప్పుడే మన కార్యక్రమం జయప్రదం అవుతుంది. ఐరోపాకు మేము సహాయం చేయగలుగుతాము మనకూ భాగస్వాముల సంస్థితిలో సమానమైన ప్రతిపత్తితో, అప్పుడే మన మందరము పని చేయడం సాధ్యమౌతుంది. ఇందులో సమాన బాధ్యతలు, నిర్వహింపబడవలసి వున్నాయి మనకూ త్యాగాలు అవసరమై వున్నాయి ఐరోపా ఏకంగా వ్యవహరించినప్పుడే ఇది సాధ్యమౌతుంది"

ఈ సందర్భంలో శ్రీ కెనెడీ ఐరోపాశాస్త్రము అమెరికాతోకలసి అట్లాంటిక్ మైత్రి నిర్వహించవలసిందని విజ్ఞప్తిచేస్తున్నట్లు పలికారు భామిస్తున్నారు ఇనంల్ డిగాల్ యొక్క పక్షపాత విధానాలవల్ల లాభంలేదని హెచ్చరిస్తున్నట్లు గూడా భావించ బడుతున్నది.

ఈ సందర్భంలో శ్రీ కెనెడీ రెండురాష్ట్రాలు క్రీందటు వాషింగ్టన్‌లోని అమెరికన్ విశ్వవిద్యాలయం చెప్పిన పద్ధతిలోనే శాంతికోసం మాతన అన్వేషణ అవసరమని ఉద్బోధించారు "మనం అందరం కలిసి ప్రపంచాన్ని సురక్షితం చేయాలి" అన్నారు

ఐరోపాలో కొన్ని రాజ్యాలు ఇప్పుడు స్వతంత్రంగా లేవు. ఆ ఐరోపీయుల స్వాతంత్ర్యకాంక్షను మనం బలపరచాలి వారి తిరిగి వారు స్వతంత్రులయ్యేటు, పాశ్చాత్య దేశాలతో పూర్వపు సంబంధాలను తిరిగి నిర్మాణం చేసుకునేటు గూడా మనం మాదరి అట్లా చేసే వారి స్వాతంత్ర్యం కాంక్షనిలిచి, వారి జాతిభావం బ్రతికి, ముందు ముందు అభివ్యక్తం చెందడానికి అవకాశం లభించింది' అని గూడా ఆయన ఈ ప్రసంగంలో పేర్కొన్నారు.

బ్రిటిష్ ఫొటోగ్రాఫర్‌కు రెండేళ్ల కఠినశిక్ష

బొంబాయి, జూన్ 24 భారత దేశంలోనికి రు 8,58,996 విలువైన వజ్రాలను దొంగతనంగా తీసుకుని వచ్చిన నేరానికి బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు, శ్రీ ఎం నర్సుల్లా బ్రిటిష్ ఫొటోగ్రాఫర్ శ్రీ బారీకెన్నర్ ఫిలిప్స్ (29 విలు)కు రెండేళ్ల కఠినశిక్షను విధించారు.

గత మార్చి 11వ తేదీన ఫిలిప్స్ లండన్ నుండి రావటంతోనే కాంతాక్రుజ్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు వారిని సోదాచేశారు ఫిలిప్స్ వజ్రాలను ఉల్లిపొర వంటి పెట్లోపొరుకాగితంలో చుట్టి తమ లోపలి దుస్తుల్లో దాచి ఉంచారని ప్రాసిక్యూషన్ తెల్పింది.

భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ లండన్‌లో కెన్సింగ్టన్ ప్యాలెస్ గార్డెన్సులో చేసిన విందు సందర్భంలో అట్లీ దంపతులను కలుసుకున్నారు —యు పి ఐ]

భారత్‌కు సహాయం: అమెరికా శ్రద్ధాసక్తులు

పంచదారకు శాశ్వత ఎగుమతి కోటా ఇస్తామని అన్నట్లు పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 24:

మనం ఏది కోరితే అది, ఏమిచేయాలంటే అది చేయటానికి అమెరికా ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదనీ, ఆ రీత్యా ఆదేశానికి తమయాత్ర మొ తంమీద 'జయప్రదం' అయినట్లే నని ఆహారమంత్రి సదాశివ కానోజీ పాటిల్ అన్నారు.

అమెరికాతో ఒక కొత్త పి ఎల్ 480 ఒప్పందం చేసుకోవటంగురించి ప్రస్తావించినప్పుడు మనవి, వచ్చే ఏడు మనదేశంనుంచి పిక్కుపై కంచదారను తెప్పించుకునేందుకు అమెరికా, అంగీకరించినదనీ శ్రీ పాటిల్ అన్నారు

శ్రీ పాటిల్ ఫ్రాన్సు, అమెరికా, జపాన్ వెళ్ళి ఆదివారం రాత్రి ఇక్కడికి తిరిగివచ్చారు నేడు పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ శ్రీ పాటిల్ ఇంకా ఇట్లా అన్నారు. అమెరికా రాష్ట్రపతి కెనెడీ, వ్యవసాయ మంత్రి ఫ్రీమన్, ఇతర ఉద్యోగులూ వందల్సార్లు పి. ఎల్ 480, తదితర అమెరికా సహాయ కార్యక్రమాల దృష్ట్యా మనదేశంలో ఆహారపరిస్థితి గురించి చర్చించాము. పారిస్‌తో వ్యవసాయ పరిశోధనపాయనశాలను మాకాము జపాన్‌లో వ్యవసాయమంత్రి పీటీఎగ్‌మెసాతో మనదేశంలో పరిపాలనా, చేపల పరిశ్రమలూ పెంపొందించేందుకు వారిసహాయం గురించి మాట్లాడాను.

ఫ్రాన్సులో అణుశక్తిని వినియోగించి మంచిరకం పరిధాన్యాలను తయారుచేస్తున్నారు ఇటువంటిది మనదేశంలో కూడా సాధ్యమవుతుందేమో పరిశీలించేందుకు కొందరు ప్రసిద్ధులను అక్కడికి పంపబోతున్నాము.

వచ్చే కొద్దియేండ్లలో మనం 20 లక్షల టన్నుల బియ్యం నిల్వచేసుకోదలుచుకొన్నాము అందుకు పాలుకు 5 లక్షల టన్నుల బియ్యం పంపిన ఇవ్వటానికి అమెరికా అంగీకరించింది ప్రస్తుత పి. ఎల్. 480 ఒప్పందం 1964 జూన్ 30తో తీరిపోతుంది దీనికింద మనకు రావలసిన గోధుమల గురించికూడా మాట్లాడాము ఆ గడువువాటి కొంతగోధుమ కొంత డాలరు చెల్లించవచ్చును దానిని తెప్పించుకోవటానికి దరిమిలాకూడా అవకాశం మిస్తారనటంతో వాకు సందేహంలేదు

కొత్తగా ఇంకో పి-ఎల్ 480 ఒప్పందం గురించికూడా ప్రస్తావించవచ్చును వివరాలేమీ మాట్లాడలేదు. వచ్చేయేడు ఆదేశంలో మళ్ళీ అధిక ఎన్నికలు జరగుతాయి అందువేత అప్పుడు వర్షాలు కు వారికి సావకాశం వుండదు అపారరంగంలో మనదేశం వీలైనంత త్వరలో స్వయంపోషకస్థితి రావాలని అమెరికా ఆశపడుతున్నది అందుకుగాను ప్రస్తుత సహాయపు ఒప్పందాల కిందనే పాంతేతిక ప్రతీయలను మనకు అందుబాటులో వుంచదలచింది

పంచదారవిషయంలో ఒప్పందం ఏమీ కుదుర్చుకోకపోయినా, మన దేశం మంచి ఎక్కువ పంచదార తెప్పించుకుంటామనీ, శాశ్వతకోటా ఒకటి నిర్ణయం చేస్తామనీ అమెరికా అధికారులు అన్నారు. వారు మన దేశంనుంచి 2½ లేదా 5 లక్షల టన్నుల పంచదార తెప్పించుకోవచ్చు

జపాన్‌లో చర్చలు

జపాన్‌కు ఈ యేడాది 90 వేల టన్నుల పంచదార అమ్మాము. మనదేశానికే ఆధిక్యమిచ్చి, ఎంత పంచదార అమ్మజూపినే అంత తెప్పించుకొంటామని అక్కడి అధికారులు అన్నారు. రెండు మూడేండ్లలో 2½ లక్షల టన్నుల ముడి పంచదారను జపాన్‌కు అమ్మటం సాధ్యమౌతుంది

జపాన్ మనదేశంనుంచి అరటిపళ్ళను కూడా విస్తృతంగా కొనటానికి సిద్ధంగా వుంది. ఈ రేగు 10 కోట్ల రూపాయల వరకూ కూడా వుండవచ్చు మామిడిపళ్ళను కూడా తీసుకొంటారేమో అడిగాను కాని, వారికి వాటిపైన మోజులేదు మనం అదేశం నుంచి ఎరువులు, ఎక్కువగా దిగుమతి చేసుకోవచ్చు. అంతేగాక మనదేశంలోనే ఆ దేశపు కంపెనీల సహకారంతో వ్యవసాయపు పనిముట్లు తయారుచేసుకోవచ్చు.

జపాన్‌వస్తువుల పేర్పాటు వల్ల బియ్యం ఉత్పత్తి వాటిగా తలు పెచ్చుతోంగి అందుచేత వరి పండించే 40 జిల్లాలలోనూ క్రమంగా కొద్దిగా కు రెండువొన్నల వరిపైగు పెట్టాలని వారిసహాయం కోరాను. ఆ సహాయం ఇస్తామన్నారు.

పంచదార ఉత్పత్తికి ప్రోత్సాహం

'మనదేశంలో పంచదార ఉత్పత్తి వచ్చే యేడాది 32,50,000 టన్నులు వుండేటట్లు చూడాలని ఇందునిమిత్తం చెరకు కొనుగోలు ధరలు పెంచటం మా తరం వుండదు ఒకవేళ ధరలు పెంచితే ఇక దానిని తగ్గించటమనేది వుండదు. ప్రపంచ విపణిలో మన్నుతం పంచదార వాడ ప్రియంగా వున్నా అది ఎల్లకాలం అట్లా వుండదు అందుచేత చెరకుధర పెంచవలసిన అవసరం లేదు

రష్యాలో పంచదార పంపిణీలో కూలి తగ్గించే లోటుపాటు కలిగి దంపాత్యలవహించాలదు ప్రతి రాష్ట్రానికి ధారాళంగా పరుకు ఇస్తున్నాము మధ్యపిణీ సక్రమంగా జరిగేటట్లు రాష్ట్రాలు చూసుకోవాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య

రాంచీ ఆంధ్రుల సత్కారం

రాంచీ (బిహార్), జూన్ 25 అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య గౌరవార్థం స్థానిక ఆంధ్రసమితివారు ఆగ్నేయ రైల్వే హోటల్‌లో తేనీటిందు చేశారు ఈ విందుకు 'హిందుస్థాన్ స్టీల్' ఛైర్మన్ శ్రీ ఎం ఎస్ రావు, హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ కాండల్య రావుగారు హాజరయినారు ఆంధ్రసమితి తరపున శ్రీ ఎం. ఆర్ ఈశ్వరరావు శ్రీ సంజీవయ్యకు స్వాగతం పలికారు

శ్రీ సంజీవయ్య మాటాడుతూ సాంస్కృతిక సంఘాలు రాజకీయాలలో పాల్గొనకపోయినా దేశక్షేమంకొరకు రాజకీయాలను అర్థం చేసుకోవటం ఎంతైనా అవసరమన్నారు దేశంలోని భారీ పరిశ్రమలలో ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా పని చేస్తూండటము ఆంధ్రరాష్ట్రానికి గర కారణమేగాక, వారి అనుభవము ముమ్మందు ఆంధ్రరాష్ట్రానికి ఉపయోగపడగలదని అన్నారు మన్నారు శ్రీ ఈశ్వరరావు వందనసమర్పణ చేశారు

రైతులకు వసలిధాలా ప్రోత్సాహం ఇవ్వ మనయితే రైతులు ధరలు పెంచటం మా తరం వుండదు ఒకవేళ ధరలు పెంచితే ఇక దానిని తగ్గించటమనేది వుండదు. ప్రపంచ విపణిలో మన్నుతం పంచదార వాడ ప్రియంగా వున్నా అది ఎల్లకాలం అట్లా వుండదు అందుచేత చెరకుధర పెంచవలసిన అవసరం లేదు

రష్యాలో పంచదార పంపిణీలో కూలి తగ్గించే లోటుపాటు కలిగి దంపాత్యలవహించాలదు ప్రతి రాష్ట్రానికి ధారాళంగా పరుకు ఇస్తున్నాము మధ్యపిణీ సక్రమంగా జరిగేటట్లు రాష్ట్రాలు చూసుకోవాలి

ఈ ఏడు పాక్ రక్షణ ఖర్చులు 12 కోట్లు

పార్లమెంటు మంజూరు: సినిమాతారల 'టీ' ఇవ్వడంపై సభలో రభస

రావల్‌పిండి, జూన్ 25: పాకిస్తాన్‌లో ఈయేడు రక్షణ ఖర్చులక్రింద 12 కోట్ల రూపాయలను పాక్ పార్లమెంటు మంజూరు చేసింది ఇందులో 9 కోట్ల 79 లక్షలు రక్షణ బలాల పెట్టుబడి ఖర్చుల కింద, 2 కోట్ల 30 లక్షలు రిపిమ్యా ఖర్చులక్రింద వ్యయం చేస్తారు ప్రభుత్వం విదేశాంగ విధానంపై చర్చకు అమోదించిన మీదట ఆ శాఖపద్దులను గూడా ఈ పార్లమెంటు మంజూరు చేసింది

నిన్నటిరోజున ఈ పద్దులను ఈ పార్లమెంటు ఆమోదించింది. ఈ సందర్భంలో జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ముషీహ్ఖాన్ హమాన్‌ను (తూర్పు పాకిస్తాన్) మందలించి, అసహనమైతే గట్టి చర్య తీసుకుంటా వని గూడా సభాపతి స్థానంలో వున్న ఉపసభాపతి శ్రీ మహమ్మద్ అన్వర్ ఖాన్ హెచ్చరించారు

శ్రీ రహ్మాన్ పాక్ విద్యామంత్రి శ్రీ ఫజ్లాలీఖాదిర్ వారిపై ఏదో కోపంతో వున్న సందర్భంలో ఈ సంఘటన జరిగింది ఉపసభాపతి హెచ్చరికను పాటించకుండా, తాను ఆ విద్యామంత్రిని అనవసరమైన మాటలన్నీ శ్రీ రహ్మాన్ అని పేర్కొన్నారు

సినిమాతార తగాదా

ఈ గొడవ ఇట్లా వచ్చినతో మంత్రివర్గపు ముగ్గురు తూర్పు పాకిస్తాన్ వ్యవహార్త శ్రీ అబ్దుల్ హమీద్ ఒక సినిమాతారి వ్యక్తి తులతో "టీ" ఇవ్వగా వుచ్చుకోవడం సరిపోదా బేరిజి అని చర్చ వచ్చింది ఈ శ్రీ హమీద్ ఉర్దూ రచనలు ఇస్లామిక్ పరిశోధన వ్యవస్థ డైరెక్టరు కూడా ము. పాక్ విద్యామంత్రి శ్రీ ఫజ్లాలీఖాదిర్ ఆ సంస్థ పేరున పాగడుతూ, మియా అబ్దుల్ హారి వంటివారు అందులో చేరితే భాగుంటుందన్నారు

అప్పుడు అబ్దుల్ సత్తార్ మల్తాన్ అనే తూర్పు పాకిస్తాన్ సభ్యుడు విలాజీ, విద్యామంత్రి మాటలకు అభ్యంతరం చెప్పారు "అయ్యా! ఆయన దారిని ఆయనను పోనియండి అటువంటి మర్యాదస్థులు అందులో చేరడం మాకు రుచించదు ఆ సంస్థ డైరెక్టరు సినిమా తారా "టీ" ఇస్తుంటే త్రాగుతున్నట్లు ఎత్తిచిలో బొమ్మలు వచ్చాయి' అన్నారు.

విద్యామంత్రి అప్పుడు శ్రీ మల్తాన్‌ను మందలించారు అబ్దుల్ హమీం వంటి పెద్ద మనుషులను అట్లా అనవద్దు అన్నారు. "తమ "అధ్యక్షులను" వచ్చులు గౌరవించడం నేర్చుకోవాలి" అని కోరారు

ఈ సందర్భంలో శ్రీ ముషీహ్ఖాన్ రహమాన్ కల్పించుకొని విద్యామంత్రిపై కేకలు వేస్తూ అబ్దుల్ హమీంను "అధ్యక్షుడు"గా మాడాలన్నందుకు అభ్యంతరం తెలియజేశారు

"తమ మిత్రుణ్ణి విద్యామంత్రి నిర్మించవచ్చు ఆ అవసరం ఖాదిరుకు ఇరుగను తయ్యు "గురువు"గా మాడమని కోరడం తప్పు" అన్నారు

సభాపతి స్థానంలో ఉపసభాపతి శ్రీ హమీద్ ఆ వక్తవ్యాన్ని మందలించారు మందు గనుక ఇట్లా చేస్తే గట్టి చర్య తీసుకోగల మన్నారు

సభలో అప్పుడువున్న ఇంకో ఉప సభాపతి (ప్రతిపక్షానికి చెందిన అతను) శ్రీ అబ్దుల్ ఖాసీం కల్పించుకొని "మంత్రులు సభ్యులతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నందు వల్లనే సభలో ఇట్టి ఉదంతాలు జరుగుతాయి" అన్నారు ఇటా వ్యక్తిగతమైన వద్దతిలో ప్రతిపక్షసభ్యులను పిలవటం మామూలుగా సభ బాగా వదుస్తుంది అన్నారు.

మలేసియాపై చిన్న "పితూరి"

తుంకు లండన్ ప్రయాణం వాయిదా

కౌలాలంపూర్, జూన్ 24: మలేషియా ఒప్పందం వ్యవహారంలో ఇప్పుడు ఏవో కొన్ని అనుకోని కష్టాలు తటస్థ ఇదినట్లు తెలియవస్తున్నది. జూన్ 27న ఈ వ్యవహారంలో తుది ఒప్పందం వ్రాసుకోవలసివుంది. అందుకుగాను లండన్‌కు పోవలసి వున్న మలయా ప్రధాని ఇప్పుడు ఆ ప్రయాణం మానుకొని, తన స్థానే ఉన్నతస్థాయి మంత్రులతో కూడి ప్రతినిధి వర్గాన్ని ఒకదాన్ని లండన్‌కు పంపిస్తున్నారు.

ఇప్పుడు ఈ ప్రతినిధివర్గం అక్కడకు వెళ్లి మలేషియా ఒప్పందం సందర్భంలో అన్ని పరిస్థితులను పక్కబరిచే పక్షంలో ప్రధాని శ్రీ తుంకు అప్పుడు బ్రిటన్‌కు బయలుదేరి పోగలరని నేడు ఒక అధికార ప్రకటన వెలువడింది

ఇటు సింగపూర్‌లోను, అటు బ్రూనీలోను తీవ్రమధ్య చెలరేగిన రాజకీయ వాతావరణాన్ని పురస్కరించుకొని అనుకున్న కార్యక్రమంలో మార్పు జరిగినట్లు భావించబడుతున్నది

ఈ రెండు ప్రాంతాలు బ్రిటన్ రక్షణలో ఉన్నాయి ఇదిగాక బ్రిటన్ వలసలైన సారవాక్ ఉత్తర బోర్నియోలు గూడా ఈ మలేషియాలో చేరవలసి ఉంది ఈ చేరికకై ఈ ప్రాంతాలు మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్‌రజాక్‌తో జరుపుతున్న సంతూలు పోతూత్తుగా భగ్నం అయినాయి

"సింగపూర్, బ్రూనీలు చేరినా, చేరకపోయినా, ఆగస్టు 31 న మలేషియా ఏర్పడుతుంది" అని ఆ తర్వాత శ్రీ తుంకు ఒక ప్రకటన చేశారు

సారవాక్, ఉత్తర బోర్నియో చేరికవిషయంలో ఎటువంటి తగాదా లేదు.

శాసన పరిషత్ ఎన్నికపై అప్పీలు

ఓట్లులెక్కింపు విసర్జన

హైదరాబాద్, జూన్ 25: 1962 జూన్‌లో శాసన పరిషత్‌కు జరిగిన ఎన్నికపై శ్రీ పైడా వెంకటనారాయణ చేసిన ఎన్నిక దావాను పురస్కరించుకొని విన్న న్యాయమూర్తి ఏ. శ్రీనివాసాచారితో కూడిన ఏకసభ్య ట్రిబ్యునల్ ముందు ప్రారంభమైన వోట్ల లెక్కింపు పరిశీలనను పార్టీలు అక్షేపణలపై మూసకున్నారు

అక్షేపణలపై తీర్పు ఇచ్చిన తరువాత తేపు మరలలెక్కింపు ప్రారంభము అవుతుంది.



హోటల్ బృందావన్
లాడ్జింగ్ అండ్ బోర్డింగ్
పాండిబజార్
5, దీనదయాళు వీధి, టి. నగర్, మద్రాసు-17.
ఫోన్: 42856
1963 జూన్ 27 వ, తేదీ లక్ష్మీవారంనాడు ప్రథమ వార్షికోత్సవము జరుపుకొనుచున్నది. ఎప్పటివలెనే తమ ఆదరాభిమానముల నొసంగి ప్రోత్సహింప ప్రార్థన.
ఇట్లు
ప్రొప్రయిటర్స్.

ప్రాథమికోపాధ్యాయులందరకు,
ఆర్యా! నమస్కృతులు
ఎన్నో సంవత్సరములనుండి మీ అభిమానమునకు పాత్రమైన
"శ్రీ గిరిజా గైడ్సు"
మీ ముందిడుచున్నాము!
3, 4, 5 తరగతులకు అన్ని సబ్జెక్టులతో, అన్ని ప్రాంతములకు అత్యంతోపయుక్తములు
గమనిక: ఈ సంవత్సరము 5 వ తరగతికి ప్రభుత్వ ప్రచురణములన్ని మారినవి మా గైడ్స్ మీ కరకమలముల నలంకరించ సిద్ధముగ నున్నవి!
ప్రచురణకర్తలు
శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
విజయవాడ-1 (కృష్ణాజిల్లా)

ఆ
డయలును

ఆ డయలును గమనించండి! దాని సూదియొక్క ప్రతి కదలిక మెషీన్ల లోపల జరుగుతున్న పనుల వివరములను తెలుపుతుంది దాని ద్వారా పరిశ్రమయొక్క ఉత్పత్తి క్రమపరచుటలో, ఉత్పత్తి సామర్థ్యమును వృద్ధిచేయుటలో అది మీకు సహాయపడుతుంది.
గమనించండి!
బజాజ్-కెయిసి ఎలెక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్స్
బజాజ్-కెయిసి ఎలెక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ సీఎగేర్ మరియు కంట్రోల్ పేనెల్స్ మీద అమర్చుటకు విరివిగా వాడబడుతున్నాయి.
బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
8/33, మవుంట్ రోడ్, మదరాసు. ఫోన్ 83969

కుటుంబమంతా, సౌఖ్యమునకు, అందమునకు బట్టలను ధరించుటకు...
వాళ్ళు కొనుక్కొనేవి...
రోహిత్ షర్టింగులు
సాదా లేక గీతలవి
రోహిత్ చీరలు...
రవిక, ఫ్రాక్, ఇత్యాది బట్టలు
పక్కగా నేయబడినవి
అద్భుతముగా తయారైనవి
రోహిత్ మిల్స్ లిమిటెడ్
హోత్రా మెహమెదాబాద్, అహమ్మదాబాద్-8
రోహిత్ గ్రూపు ఎంటర్‌ప్రైజ్
RPY 5

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by Radha Krishna, at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street Madras 1
Editor. S. Sambhu Prasad, Phone Madras 22244 & 21747
Hyderabad, 42703